జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 23, ఏప్రిల్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




**జగన్ అరాచకాలపై జనంలో చైతన్యం తేవాలి** 2 లో

# ఇదేమి రాజ్యం?

## ఏపీలో ప్రజాస్వామ్యం ఉందా?

- మాజీ హెూంమంత్రి ఇలాకాలోనే మత్తుమందు అమ్మకాలు
- అడ్డుకోవాలంటూ ఓ మహిళ ఆక్రందన
- ఎస్పీ, కలెక్టరుకు చెప్పినా ఫలితం శూన్యం
- చివరకు ఢిల్లీలో తన బొటనవేలు నరుక్కుని నిరసన
- ప్రత్తిపాడు లక్ష్మి చర్యతో దేశంలో పోయిన ఏపీ పరువు

**కామెంట్**



(మార్తి సుబ్రహ్మణ్యం)

అసలు రాష్ట్రంలో న్యాయం ఉందా? చట్టం పనిచేస్తోందా? లేక పాలకులకు చట్టం చుట్టంగా మారిందా? వ్యవస్థలను మేనేజ్ చేసిన క్రమంలో న్యాయం-ధర్మం-చట్టం గుడ్డిదయిపోయిందా? ధర్మం నాలుగుపాదాల మీద కాదుకదా.. కనీసం ఒక కాలితోనయినా నడుస్తుందా?...పోనీ వీల్ చైర్‌లోనయినా నడుస్తుందా? ఇవీ కోవూరు లక్ష్మి అనే దళిత మహిళ, దేశరాజధాని ప్రజల సాక్షిగా బొటన వేలు కోసుకున్న విషాద దృశ్యాలు చూసిన తర్వాత ఏపీ ప్రజల్లో మాత్రమే కాదు.. యావత్ దేశప్రజల మనసుల్లో ఆవిష్కృతమైన ప్రశ్నలివి. ప్రజాస్వామ్య పిపాసులు మనసు నుంచి తూటాల్లా దూసుకువచ్చిన ప్రశ్నాస్త్రాలివి.. అరాచకం రాజ్యమేలుతున్న ఫలితంగా.. వ్యవస్థలు ధృతరాష్ట్రులై, పాలకులు దుర్యోధన-దుశ్శాసులైతే జరిగే దారుణాలు ఇలాగే ఉంటాయంటూ సోషల్‌మీడియాలో వెల్లువెత్తిన నిరసన జ్వాల ఇది. మొత్తంగా ఏపీలో అరాచకత్వమే రాజ్యమేలుతుందంటూ దేశప్రజలకు ఓ మహిళ తన బొటనవేలు నరుక్కుని మరీ ఇచ్చిన సందేశం!!

గుంటూరు స్వర్ణభారతినగర్‌కు చెందిన కోపూరి లక్ష్మి అనే దళిత ఆడబిడ్డ... దేశ రాజధాని సాక్షిగా తనకు జరిగిన అన్యాయంపై స్పందించని ఈ వ్యవస్థపై ఆగ్రహంతో, అందరూ చూస్తుండగా, తన బొటలి వేలి నరుక్కున్న విషాద దృశ్యం మనుసున్న ప్రతి ఒక్కరినీ కదలించింది. కఠిన పాషాణ హృదయాలను సైతం ఆ దృశ్యం కరిగిస్తుంది. పురాణాల్లో ఏకలవ్యుడు



గురుదక్షిణగా తన బొటనవేలిని నరుక్కున్న చరిత్ర మాత్రమే తెలుసు. కానీ ఆదర్శ మహిళ సంఘం అధ్యక్షురాలిగా మహిళా సమస్యలు, ప్రజాసమస్యలపై లక్ష్మి అనే ఏకలవ్యురాలు, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు సుపరిచితురాలయిన ఓ మహిళా నేత.. ఈ వ్యవస్థపై ఆగ్రహం, అసంతృప్తితో తన బొటనవేలిని నరుక్కుంటారని ఎవరైనా ఊహించారా?

ఆ ప్రాంతంలో చిన్నపిల్లలలో గంజాయి అమ్మకాలు, నేరప్రవృత్తిని పెంచుతున్న అధికారపార్టీ పెద్ద మనుషుల పాలిక ఆమె సివంగి అయ్యారు. దానిని అడ్డుకోవాలని ఉద్యమించారు. ఎస్పీ, కలెక్టర్లకు ఫిర్యాదు చేసిన స్పందన శూన్యం. అయినా ఆశ చావక ఉన్నతాధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినా కంఠశోష, కాళ్లనొప్పి తప్ప ఫలితం మిగతా.. 2లో



## చిరంజీవిని విమర్శించే స్థాయి

# బ్రోకర్ సజ్జలకు లేదు

- జగన్ అంటే అహంకారం..విధ్వంసం..దోపిడీ
- విధ్వంసం, దోపిడీనే తన జీవితాశయంగా జగన్ పెట్టుకున్నారు
- జగన్ లాంటి బందిపోటును తరికొట్టేందుకు జనం ఏకమవ్వాలి?
- వ్యక్తిగత విమర్శలు చేస్తూ నీచానికి పాల్పడున్నారు
- సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- రాష్ట్రంలో అరాచకాలను నిరసిస్తూ లక్ష్మీ అనే మహిళ ఢిల్లీలో బొటనవేలు నరుక్కుంది
- కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి భవిష్యత్తు
- జగ్గంపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

జగ్గంపేట,మహానాడు: ఆడబిడ్డలు యుద్ధానికి సిద్ధమా? 4,500 టీ టైం పాయింట్లతో 20వేల ఉద్యోగాలు కల్పించిన అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్. 40 ఏళ్లుగా మిమ్మల్ని కాపలాకాసి ఆధరించిన నాయకుడు నెహ్రు. జగ్గం పేట ప్రజల ఉత్సాహంతో ఉన్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు సభలకు వస్తున్నారు. 41 సభలు పూర్తి చేసి నేడు ఇక్కడికి వచ్చాను. ఎన్నికలు నామమాత్రమే గెలవబోయేది కూటమి అభ్యర్థులే. ప్రజల్లో మార్పు చాలా స్పష్టంగా కనపడుతుంది. మార్పు వేవ్ గా మారి వైసీపీ కొట్టుకొని పోవడం ఖాయం.

గుంటూరుకు చెందిన కోవూరి లక్ష్మీ అనే మహిళ రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాన్ని పీఎం, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తులకు తెలియజేయడానికి ఢిల్లీలో నిరసన తెలియజేసింది. గంజాయిని చిన్న పిల్లలతో అమ్మించి నేరాలకు పాల్పడేలా చేస్తున్నారు. భూ కబ్జాలతో దోచుకున్నారని ఎంత మందిని చెప్పినా పట్టించుకోకపోవడంతో ఢిల్లీకి వెళ్లి బొటన వేలు కోసుకుంది. మిగతా.. 7లో




## పది ఫలితాల్లో

# బాలికలు టాప్

- ఈ ఏడాది రికార్డు స్థాయిలో 86.69 మంది ఉత్తీర్ణత
- పది పరీక్షలకు 6,16,615 మంది హాజరు
- బాలికలు 3,02,005, బాలురు 3,14,610
- బాలికలు 89.17శాతం, బాలురు 84.32శాతం ఉత్తీర్ణత
- నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన 2803 పాఠశాలలు
- 96.37% ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం మొదటి స్థానం, 62.47% ఉత్తీర్ణతతో చివరి స్థానంలో కర్నూల్ జిల్లా
- 98.43% అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించిన ఏపీ రెసిడెన్షియల్, ఏపీ బీసీ సంక్షేమ పాఠశాలలు
- ఈ ఏడాది రికార్డు సమయంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలు విడుదల
- మే 24 నుండి జూన్ 3 వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణ.
- కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ ఘటనలు లేకుండా పకడ్బందీగా పరీక్షలు
- ఈ విద్యాసంవత్సరం నుండి PEN యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్ అమలు.
- డిజీ లాకర్‌లో అందుబాటులోకి పది ఫలితాల మార్క్స్ లిస్ట్
- పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీ. సురేష్ కుమార్

విజయవాడ, మహానాడు: పది ఫలితాల్లో మరోసారి బాలికలు టాప్‌లో నిలిచారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ విజయవాడలోని తాజ్ వివంత(గేట్ వే) హెూటల్ లో సోమవారం విడుదల చేశారు. ఈ ఏడాది మిగతా.. 6లో

## జగన్ ఐదేళ్లపాలనలో

# మెరుపుల కంటే మరకలే ఎక్కువ

- జగన్ పాలన- సమగ్ర అంశాలపై విశ్లేషణ



(పిపిఎన్ ప్రసాద్)

జగన్ సర్కార్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన అంశాల్లో కీలకమైనవి.. మూడు భాగాలుగా విభజిస్తే.. సంస్కరణలు.. వ్యక్తిగత అంశాలు.. రాష్ట్ర అంశాలు. ఈ ఏడాది ఎన్నికల జరిగే అవకాశం నేపథ్యంలో పురోగతి ఫలితాలపై ఒక విశ్లేషణ.

**1. సంస్కరణలు:**

నాడు నేడు: బడుల ఆధునీకరణ ఆంగ్ల మాధ్యమం లో బోధన వలన సానుకూలత ఉంది అయితే ఉపాధ్యా యుల నియామకం చేపట్టి దశలవారీగా ఆంగ్ల మాధ్యమం లో విద్యా బోధన చేపట్టి ఉంటే.. భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలు ఉండేవి. బడుల విలీనం పెద్ద మైనస్. నాడునేడు & అమ్మఒడి వలన ఆమేరకు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగిన దాఖలాలు లేవు. మిగతా.. 2లో

## చెత్త పార్టీ.. చెత్త నాయకులకు

# ఓటేయొద్దు..

- వెలిగొండ ఆరు నెలల్లో పూర్తిచేస్తానన్నావు
- ఐదేళ్లు గాడిదలు కాశావా జగన్?
- మోసగించడానికే సిద్ధం అంటున్నావా?
- పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి
- ఎర్రగొండపాలెంలో బహిరంగ సభ

ఒంగోలు, మహానాడు: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు జిల్లా ఎర్రగొండపాలెంలో సోమవారం భారీ బహిరంగ సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి మిగతా.. 2లో



# 'కట్టు'కథ..కంటి..న్యూస్

- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

ఆ రాయి కోడికత్తి చరిత్రని తిరగ రాసింది. చీకట్లో లక్ష్యం తప్పకుండా ప్యాలస్ రాయి రెండు పిట్టల్ని కొట్టేసింది. లేని గాయానికి వేసిన కట్టు సైజు రోజు రోజుకీ పెరుగుతోంది. 'కట్టు'కథ




..కంటి..న్యూస్....ఈ కట్టు కథలు మే 13న కంచికి చేరతాయి.

# మహా కనికట్టు..

- గాయంపై.. గందరగోళం!
- పెరుగుతున్న జగనన్న తల పట్టీ సైజు
- చిన్న పట్టీ నుంచి పెద్ద పట్టీ వేసుకున్న వైనం
- వెల్లంపల్లి కంటిపైనా 'పెద్ద' పట్టీ
- పోలింగ్ నాటికి ఇంకా పెరిగే అవకాశం?
- అదే మాట చెప్పిన రఘురామకృష్ణంరాజు
- పెరుగుతున్న పట్టీ సైజుపై అభిమానుల ఆందోళన



గాయం... ఘోరం.. అది హత్యాయత్నానికి దారితీసిన చిన్నగా కనిపించే 'పెద్ద' గాయం.. లక్షలాదిమంది అక్కాచెల్లెమ్మలు.. అవ్వాతాతలు.. మేనల్లుళ్లు గుండెలో గుడికట్టుకుని కొలిచే 'సంక్షేమ దేవుడు' జగనన్నకు, తృటిలో తప్పిన ప్రమాదమది. ఇప్పుడు అందరి ఆందోళన ఒకటే. శివుని నుదుటన తలపై విబూది మాదిరిగా ఇంకెంత కాలం ఉంటుంది? జగనన్న తలకు కట్టిన పట్టీ సైజు రోజురోజుకూ ఎందుకు పెరుగుతోంది? ఎవరికైనా తగిలిన దెబ్బ రోజురోజుకూ తగ్గుతుంటుంది. కానీ జగనన్న తలకు తగిలిన గాయంపై వేసిన పట్టీ రోజురోజుకూ రివర్స్‌లో ఎందుకు పెరుగుతోంది? జమిలిగా తగిలిన ఆ రాయిదెబ్బతో వేసిన అరచేతిమందంసైజు పట్టీకట్టు, వెల్లంపల్లి తలపై ఇంకెంత కాలం ఉంటుంది? పోలింగ్‌తో పోతుందా?.. ఇదీ ఇప్పుడు జగనన్న అభిమానుల ఆందోళన. మిగతా.. 2లో

| అధికారులకు జగన్ 'రెడ్డి'కార్పెట్! నీలాయపాలెం విజయ్‌కుమార్ | ఆంధ్రలో 'కరణం' గారి రాజకీయం | సజ్జల 'చిరు' విమర్శలు వైసీపీకి శాపం కానుందా? | పోస్టల్ ఓటు గడువు తేదీ పెంచండి బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ లేఖ | ట్రిబుల్ ఇంజన్‌తోనే అభివృద్ధి సాధ్యం దగ్గుబాటి పురందేశ్వరి |
|---|---|---|---|---|
| తరువాయి 3లో | తరువాయి 4లో | తరువాయి 3లో | తరువాయి 4లో | తరువాయి 5లో |

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 23, ఏప్రిల్ 2024

## మీ వేళ్ళు కోసుకోవడం కాదు...

- జగన్ దుర్మార్గ పాలనపై వేటు వేయండి
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

మంగళగిరి,మహానాడు: రాష్ట్రంలో జగన్ అరాచక పాలనను దేశం దృష్టికి తీసుకువెళ్లేందుకు గుంటూరుకు చెందిన ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు కోపూరి లక్ష్మి తన వేలిని కోసుకున్నారన్న వార్త నన్ను కలచివేసింది. తమ ప్రాంతంలోని అక్రమాలను గురించి ఆమె ఇచ్చిన ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి ఉంటే నేడు ఇంత దారుణం జరిగి ఉండేది కాదు.

రాష్ట్రంలో ప్రజల నిస్సహాయస్థితికి ఇది నిదర్శనం. ప్రజలారా! మీ వేళ్ళు కోసుకోవడం కాదు... రేపటి ఎన్నికల్లో అదే వేలితో బటన్ నొక్కి, మీ ఓటు అనే ఆయుధంతో జగన్ దుర్మార్గ పాలన పై వేటు వేయండి. అంతేగాని నిర్వేదంతో, నిస్పృహతో ఇలాంటి ఘటనలకు పాల్పడవద్దని కోరుతున్నా. ఇవి సమస్యలకు పరిష్కారం చూపవు. రేపు కూటమి ప్రభుత్వం వచ్చాక...మాఫియా గాళ్లను రాష్ట్రం నుంచి తరిమేద్దాం. అక్రమాలను అణిచేద్దాం.

N Chandrababu Naidu @n... · 39m


రాష్ట్రంలో జగన్ అరాచక పాలనను దేశం దృష్టికి తీసుకువెళ్లేందుకు గుంటూరుకు చెందిన ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు కోపూరి లక్ష్మి తన వేలిని కోసుకున్నారన్న వార్త నన్ను కలచివేసింది. తమ ప్రాంతంలోని అక్రమాలను గురించి ఆమె ఇచ్చిన ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి ఉంటే నేడు ఇంత దారుణం... Show more



# జగన్ అరాచకాలపై జనంలో చైతన్యం తేవాలి

- ఐదేళ్ల విధ్వంసంపై గళం విప్పాలి
- ఈ ఎన్నికల్లో ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలబడాలి
- దోపిడీ, విధ్వంస పాలనపై విస్తృత చర్చ జరగాలి
- ఇన్‌ఫ్లూయెన్సర్లతో సమావేశంలో చంద్రబాబు పిలుపు
- 'బాబును మళ్లీ రప్పిద్దాం' కార్యక్రమానికి శ్రీకారం

మంగళగిరి,మహానాడు: ఎన్నికల సమరానికి ఇక కేవలం 20 రోజులు మాత్రమే ఉంది...ఈ ఇరవై రోజులు పార్టీ గెలుపు కోసం అవిశ్రాంతంగా శ్రమించాల్సిన అవసరం ఉందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. 'బాబును మళ్లీ రప్పిద్దాం' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఇన్‌ఫ్లూయెన్సర్లతో మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ అరాచక పాలనపై పెద్దఎత్తున ప్రజలను చైతన్యం చేయాలని, జనసమూహాలు అధికంగా ఉండే మార్కెట్ సెంటర్లు, బస్టాండ్లు, సినిమాహాళ్లు తదితర ప్రాంతాలకు వెళ్లి ప్రజలకు జగన్ విధ్వంస పాలన గురించి వివరించాలన్నారు. దేశంలోనే అతిపెద్ద




దోపిడీదారుడైన జగన్‌ను పోల్చాలంటే మరో కొత్తపదాన్ని కనిపెట్టాలి. రాబోయే ఎన్నికల్లో ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలబడాలి. రాష్ట్రాన్ని వైసీపీ రహిత రాష్ట్రంగా మార్చాలని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి బటన్ నొక్కానని డబ్బా కొట్టుకుంటున్నాడు. బటన్ నొక్కడానికి జగనే అవసరం లేదు. ఐదేళ్లుగా ప్రజలపై పన్నులు, చార్జీల బాదుడును నిర్విరామంగా కొనసాగించారు. విధ్వంసానికి మారుపేరే జగన్. పోలవరం, అమరావతిని విధ్వంసం చేశాడు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను దెబ్బతీశాడు. వీటన్నిం టిపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు.

### ఎర్రచందనం స్మగ్లర్లకు జగన్ టికెట్లు

రాష్ట్రంలో జగన్ పంచభూతాలను కూడా వదల్లేదు. జగన్ రెడ్డి ఇసుక మాఫియా కారణంగా రాష్ట్రంలో భూగర్భజలాలు అడుగంటిపోయే పరిస్థితి నెలకొంది. ఇష్టారాజ్యంగా ఇసుక తోడేయడంతో నదులకు ఇరువైపులా ఉండే పంట పొలాలు నాశనం అవుతాయి. తెలుగుదేశం ప్రభుత్వంలో నదుల మనుగడ కోసం చెక్‌డ్యాంలు నిర్మిస్తే నేడు విధ్వంసం చేస్తున్నారు. ఖనిజ సంపదను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. మంగంపేటలోని బైరైటీస్ గనులను మొత్తం ఊడ్చే శారు. ప్రపంచంలోనే నెల్లూరు ప్రాంతంలో అరుదుగా లభించే సిలికాన్ ఇష్టారాజ్యంగా తవ్వే శారు.సిలికా శాండ్‌ను చెన్నైకు తరలించి సొమ్ము చేసుకుంటు



న్నారు. రెడ్ శాండిల్ స్మగ్లర్లకు జగన్ టికెట్లు ఇస్తున్నాడు. చిత్తూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిపై 11 ఎర్రచందనం కేసులు ఉన్నాయని ఆయనే తన అఫిడవిట్‌లో రాసుకున్నారు. ఎర్రగంగిరెడ్డి, పెద్దిరెడ్డిలు ఈ కోవకు చెందినవారే. రూ.10 వేల కోట్ల విలువైన లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను రూ.500 కోట్లకే జగన్‌రెడ్డి తన మేనమామ కొడుక్కి కట్టబెట్టాలని చూశాడు. పర్యావరణ పరిరక్షణ కోసం తెలుగుదేశం హయాంలో నాటిన చెట్లను నేడు జగన్‌రెడ్డి ముఠా నరికి సొమ్ము చేసుకున్నారు. మద్యనిషేధం చేస్తానని చెప్పిన జగన్‌రెడ్డి ఒకప్పుడు రూ.60 ఉన్న క్వార్టర్ బాటిల్‌ను నేడు రూ.200 చేసి పేదల రక్తాన్ని తాగుతున్నాడు. నాసిరకం మద్యం పోసం 30 వేల మంది ప్రాణాలు బలిగొన్నాడు. 30 లక్షల మంది ఆరోగ్యాలను నాశనం చేశాడు.

### రైతులు, కూలీలను నట్టేటముంచారు

జగన్ పాలనలో రైతులు, రైతు కూలీలను నట్టేట ముంచాడు. తెలుగుదేశ ప్రభుత్వ హయంలో 'జీరో బడ్జెట్-నేచురల్ ఫామింగ్'తో తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన తిండి గింజలు పండి చేలా రైతులను ప్రోత్సహించాం. కరువు సీమగా పేరొందిన రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సిరులు పండిరచేలా చేసి రైతులకు అండగా నిలబడ్డాం. రైతులకు ఆదాయం పెంచాల ని ఎన్టీఆర్ కాలం నుంచి వాణిజ్య పంటలను ప్రోత్సహించాం. ఎన్టీఆర్ మలేషియా నుంచి పామాయిల్ తీసుకొచ్చి రాష్ట్రంలో నాటించారు. నేడు పామాయిల్ ఉత్పత్తిలో దేశంలోనే రాష్ట్రం నెంబర్-1గా నిలిచింది. నదుల అనుసంధానం చేసేందుకు ప్రాధాన్యతనిచ్చాం. పట్టిసీమను పూర్తిచేసి 13 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాం. తెలుగుదేశం ప్రభుత్వం కృషితో నాడు రాష్ట్రం 14 శాతం వృద్ధి సాధించింది. కానీ, జగన్ నేడు రైతు భరోసా కేంద్రాలంటూ రైతు దగా కేంద్రాలుగా మార్చేశాడు. దేశంలో కెల్లా నేడు రాష్ట్రంలో ఎక్కువగా నిరుద్యో గం ఉంది. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదు...పోలీస్ రిక్రూట్‌మెంట్ లేదు. రాష్ట్రంలో యువత భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది.

గంజాయి, డ్రగ్స్‌తో యువత భవిత ను నాశనం చేశారు. ఐదేళ్ల జగన్ అరాచకాలపై మీరంతా గొంతు విప్పాలి. రాష్ట్రంలో జగన్ విధ్వంసం, సమస్యలపై ప్రజల్లో విస్తృత చర్చ జరగాలి. వైకాపా ప్రభుత్వం వల్ల ఒక తరం నష్టపోయిందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

# జగన్ ఐదేళ్లపాలనలో మెరుపుల కంటే మరకలే ఎక్కువ

(మొదటిపేజీ తరువాయి..)

**సచివాలయాలు:**

పని తక్కువ ఖర్చు ఎక్కువ 70 వేల మంది ఉద్యోగుల రెగ్యులర్. ఇంత వ్యవస్థ ఉండి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డు ఇవ్వడానికి ఆరు నెలలు ఆగాల్సిరావడం ప్రధాన లోపం. పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం చేసి సర్పంచుల అధికారాలకు కత్తెర వేసి న్యాయస్థానం లో వెనక్కి తీసుకుంది. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు పక్కదోవ పట్టించడం గ్రామాల అభివృద్ధికి బాగా నష్టం.

**వాలంటీర్లు:**

పింఛన్లు ఇంటింటికీ పంచడానికి ఉపయోగం మిగతా పెద్దగా ఉపయోగం లేదు అంతమంది అవసరం లేదు పార్టీకి వీరి వలన ఉపయోగం కానీ వీరికి పార్టీ వలన ఉపయోగం లేదు. 2 లక్షల మంది యువత కేవలం 5 వేలు వేతనంతో ఎదుగుబొదుగు లేక నష్టపోయింది.

**రైతు భరోసా కేంద్రాలు:** రైతులకు కొంత లబ్ది కొంత ఉంది కానీ ప్రచారం చేసినంత లేదు. ఆర్భాటం జాస్తి. ధాన్యం కొనుగోలు డబ్బు సకాలంలో ఇవ్వకపోవడం మైనస్.

**భూ హక్కు భూ రక్ష:** 1.26 కోట్ల హెక్టార్లలో రీ సర్వే లక్ష్యం ఆ మేరకు వేగంగా కదలడం లేదు. ప్రధాన లక్ష్యాల్లో ఒకటి అయిన ప్రభుత్వపరం అయిన భూముల వివరాలు లేవు. న్యాయస్థానం ఆశ్రయించే అవకాశం లేకపోవడం వలన భూ యజమానులకు భారీ ప్రమాదం పొంచి ఉంది

**జిల్లాల పెంపు:** ఇచ్చిన మాట ప్రకారం పెంచారు. అయితే వివాదాలు ఎక్కువ అవడంతో ఆశించిన సానుకూలత లేదు. ఓవైపు రాష్ట్ర అంశంలో పరిపాలన వికేంద్రీకరణ అని ప్రచారం చేస్తూ, జిల్లాల అంశంలో ఒకే చోట కార్యాలయాలు అన్నీ ఉండేలా, ఇంటిగ్రేటెడ్ నిర్మాణాలు అనేది ద్వంద్వ వైఖరి. కనీసం భవనాలు కూడా నిర్మాణాలు కూడా లేవు.

**టిడ్కో ఇళ్ళు:** ప్రస్తుతం ఇచ్చింది 40 వేలు. ఇవ్వాల్సింది 2.20 లక్షలు. రూపాయికి అన్నారు. ఏమైందో తెలియదు.

**ఓటిఎస్, లే అవుట్ & క్రమబద్ధీకరణ:** ఈ మూడూ డిజాస్టర్ విధానాలు అయ్యాయి. జగన్ పై జనానికి విశ్వసనీయత కొరవడటమే వైఫల్యాలనికి కారణం.

**మోటార్లకు మీటర్లు:** రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల రైతుల మోటార్లకు మీటర్లు లక్ష్యం. రైతులు ముందు బిల్లు చెల్లించాలి. ఆ తర్వాత ప్రభుత్వం రైతులకు ఇస్తుంది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితుల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి నిధులు సర్దుబాటు కావడం లేదు. మరి రైతులకు బిల్లులు చెల్లింపులు అంటే కష్టమే.

**విద్యా దీవెన:** ఫీజు రీయింబర్స్మెంట్ పాతది. అయినా ప్రచారం ఘనం. చెల్లించే విధానం భిన్నం. ఓట్ల కోసం విద్యాసంస్థలకు సిబ్బందికి నరకయాతన విధానం. మళ్ళీ జగన్ వస్తే సగం విద్యాసంస్థలు మూతపడతాయి.

**బయోమెట్రిక్:** మొదట్లో ఉపాధ్యాయులకు మాత్రమే అని అనుకున్నా, ఆ తర్వాత అన్ని శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ఫేస్ యాప్ ద్వారా హాజరు. జగన్ తీసుకున్న ధైర్యమైన నిర్ణయం అభినందించక తప్పదు.

**సుపరిపాలన:** కక్ష సాధింపు ప్రత్యర్థి పై కేసులు ఆర్థిక మూలాలను దెబ్బతీయడం విధ్వంసవికేంద్రీకరణ ఇలా అర్థం మార్చారు

### 2. వ్యక్తిగత లబ్ది అంశాలు

**గృహ నిర్మాణం:** లక్ష్యం బారెడు చేరుకుంది బెత్తెడు. పాతిక శాతం పూర్తి అవలేదు. కేంద్రం ఇచ్చే డబ్బును సర్దుబాటు చేసి మీరే కట్టుకోండి అంటూ పురమాయించారు. ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగం కూడా ఇవ్వరు.

**మెడికల్ కాలేజీలు:** లక్ష్యం 17 పూర్తి 5 అందులో మూడు పాతవి అప్‌గ్రేడ్ చేసినవి. అందులో సగం సీట్లు పేద మధ్యతరగతి వారు భరించేలా లేవు. ప్రచారానికి మాత్రమే బాగుంటుంది.

**ఉద్యోగుల రెగ్యులర్:** రాష్ట్రవ్యాప్తంగా 36 శాఖల్లో ఉన్న 60 వేల మంది ఉద్యోగుల్లో 10 వేల మందికి రెగ్యులర్. 2.6 లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఊసే లేదు జీతాల పెంపు కూడా అంతంతమాత్రంగానే.

**ఏటా ఉద్యోగ కేలండర్:** గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువమంది ఆశావహులు ఉండే ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ లేదు. ప్రైవేటు లో కూడా ఉద్యోగ అవకాశాలు తక్కువ. మొత్తంగా యువత భారీగా నష్టపోయినట్లే అనుకోవాలి.

**మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు:** మొదట్లో 80 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు అని ప్రకటించినా, ఆ తర్వాత అవి 13 కి చేరాయి. వాటిలో కార్యరూపం దాల్చే అవకాశాలు ఉన్నవి కేవలం 3.మండలానికి ఒక మహిళ ఇంటర్ కళాశాల జీవో ఇచ్చారు. లెక్చరర్ల నియామకాలు చేపట్టలేదు. అడ్మిషన్లు లేక అగచాట్లు పడుతున్నారు.

నియోజకవర్గానికి ఒక పాలిటెక్నిక్, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక నైపుణ్య శిక్షణ కేంద్రం. ఇవి కేవలం మాటలకు పరిమితం. లక్ష్యానికి ఆమడ దూరంలో ఉన్నాయి.

### 3. రాష్ట్ర ప్రయోజన అంశాలు

**హెూదా విభజన హామీలు పోలవరం:** చేతులు ఎత్తేశారు. గత ఎన్నికల ముందు ఇవే ప్రధాన అంశాలుగా మేధావులు విరుచుకుపడ్డారు. ఇప్పుడు మౌనం వహించారు

రోడ్డు మ్యాప్ రయ్ రయ్ ఇలా ఐదేళ్ళుగా కామెడీ అయినా, కేంద్ర పరిధిలో ఉన్న జాతీయ రహదారుల నిర్మాణం ఎక్కువగా ఉండటం వలన కొంత కలిసొచ్చింది.

రైల్వే సహా కేంద్ర రాష్ట్ర ఉమ్మడి ప్రాజెక్టుల్లో రాష్ట్ర వాటా ఇవ్వలేదు. చెప్పుకోవడానికి ఏమీ ఉండదు.

జిల్లాకో విమానాశ్రయం ఒక కామెడీ. ఓర్వకల్లు కూడా బాబు హయాంలో ఎక్కువగా పూర్తి అయింది కాబట్టి అదొక్కటే ప్రారంభోత్సవం చేసి మమ అనిపించారు.

ప్రైవేటు ఉపాధి కల్పనకు అవకాశం ఉన్న పరిశ్రమల అంశంలో జగన్ సర్కార్ వైఫల్యం బాగా కనపడుతుంది.

రైతు ప్రభుత్వం అని ప్రచారం చేసినా , జల ప్రాజెక్టుల నిర్మాణంలో పురోగతి అంతంత మాత్రమే. ఇప్పటికి ప్రారంభించినవి కేవలం 5 అయితే రైతు భరోసా కింద చెప్పింది 13500. ఇచ్చింది 7500. సూక్ష్మ సేద్యం ప్రకృతి వ్యవసాయంలో ప్రోత్సాహకాలు కూడా అంతంత్రమాత్రంగానే.

ఇక ప్రధానమైనది "మూడు రాజధానులు" ప్రాంతీయ చిచ్చు ద్వారా లబ్ది పొందే ప్రయత్నం చేసినా విఫలం.

మొదటినుంచి చెప్తున్నది ఇప్పుడు చెబుతున్నది ఒకటే.. జగన్ సర్కార్ పై సానుకూలత ఏదైనా ఉంది అంటే అది ఒక సంక్షేమం పప్పులు బెల్లాలు మాత్రమే. అవే చాలు అని జనం అనుకుంటే వైనాట్ 175. రాష్ట్ర భవిష్యత్తు సంస్కరణలు ఫలితాలు అభివృద్ధి కూడా జనం ఆలోచిస్తే టిడిపి 120..

## చెత్త పార్టీ.. చెత్త నాయకులకు ఓటేయొద్దు..

(మొదటిపేజీ తరువాయి..)

ప్రసంగించారు. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే బాగా సంపాదించాడు అంట కదా..కమీషన్లు మొత్తం దోచేశారట కదా..ఆయన మంచోడు అయితే ఇక్కడ నుంచి ఎందుకు మార్చారు? ఈయన చెత్త అని వీళ్లే ఒప్పుకున్నారు కదా? ఇలాంటి చెత్తలకు, చెత్త పార్టీలకు ఓటు వేయడం అవసరమా? అని ప్రశ్నించారు. జగన్‌కు ఓటు వేస్తే ఈ నియోజకవర్గం బాగుపడుతుందనుకున్నారు. ఆయన ఏం ఉద్ధరించారు? వెలుగొండ ప్రాజెక్ట్ వైఎస్సార్ కట్టాలని అనుకున్న ప్రాజెక్టు. 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు , 15 లక్షల మందికి తాగునీరు అందించే ప్రాజెక్టు. వైఎస్సార్ హయాంలో 60 శాతం పూర్తి చేశారు. చంద్రబాబు హయాంలో ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్న ప్పుడు చంద్ర బాబును విమర్శించారు. అధికారంలోకి వచ్చాక 6 నెలల్లో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని చెప్పారు. ఐదేళ్లు అధికారం అనుభవించి తట్టెడు మట్టి తీయలేదు.. వెలుగొండ పూర్తి చేయ కుండా ఇన్నాళ్లు గాడిదలు కాశారా? వైఎస్సార్ వారసులు వీళ్లా? అని ధ్వజమెత్తారు. సాగు నీరు లేదు..తాగునీరు లేదు.. గుక్కెడు నీళ్ల కోసం ఈ ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారు. నియో జకవర్గంలో వలసలు పోతున్నారు. రైతులకు కనీసం డ్రిప్ ఇరిగేషన్ కూడా లేదని మండిపడ్డా రు. ఒక్క హామీ నిలబెట్టకుండా ఇప్పుడు సిద్ధం అంటూ బయలుదేరాడు.. మేనిఫెస్టోలో పెట్టిన అంశాలు నెరవేర్చకుండా మోసం చేయ డానికి సిద్ధమా? మద్యనిషేధం అని హామీ ఇచ్చి కల్తీ మద్యం అమ్మడానికి సిద్ధమా? రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేయడానికి సిద్ధ మా? అని ధ్వజమెత్తారు.

# ఇదేమి రాజ్యం?

(మొదటిపేజీ తరువాయి..)

శూన్యం. 41వ డివిజన్‌లో భూకబ్జాలు, అధికారుల సంత కాలను మాజీ హెూంమంత్రి సుచరిత అనుచరులే చేస్తున్నారన్నది ఆమె ఆరోపణ.

ఈ అక్రమాలు-అరాచాలకు కారణమయిన ఎమ్మెల్యే సుచరిత, ప్రస్తుత వైసీపీ అభ్యర్థి కిరణ్‌కుమార్ అనుచరులు పిల్లి మేరి, బొల్లెద్దు వెంకట్, షేక్ నాగులు, ఎంఎల్ పుష్పలత, పులిపాటి అంజలి, లోకయ్యను విచారించాలన్నది లక్ష్మి డిమాండ్. అధికారమే వారిదైనప్పుడు.. అధికారులే ఆ పార్టీకి గులాంగిరి చేస్తున్నప్పుడు లక్ష్మి మాట వినేదెవరన్నది బుద్ధిజీవుల ప్రశ్న.

అయినా వ్యవస్థలు స్పందించకపోడంతో.. తమ గోడును సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్రపతి, ప్రధాని తదితర పెద్దలకు వెళ్లబోసుకోవాలన్న లక్ష్యంతో.. ఢి ల్లీ వెళ్లిన లక్ష్మికి సహజంగానే వారి దర్శనం కాలేదు. ఆమె మొర వినే వారే కనిపించలేదు. దానితో నిరాశా నిస్పృహకు గురైన ఆ దళిత ఆడబిడ్డ.. ఇండియాగేట్ సాక్షిగా.. ఈ వ్యవస్థల వైఫల్యానికి నిరసనగా, ఏకలవ్యురాలి అవతారమెత్తి, తన బొటనవేలిని తెగనరుక్కున్నారు. ఈ దృశ్యం ఇప్పుడు దేశం మొత్తం సోషల్‌మీడియా సాక్షిగా దర్శించింది. ఇది ఏపీలో పాలనా వ్యవస్థను వేలెత్తి చూపించింది. ఏపీలో పాలన ఎంత చక్కగా అఘోరిస్తుందో దేశానికి చాటింది.

ఈ విషాదంలో బాధితురాలు లక్ష్మికి సానుభూతి ప్రకటించడం వినా చేసేదే మీ లేదు. అసలు ఒక దళిత ఆడబిడ్డ ధైర్యం చేసి, అంత దూరం వెళ్లడమే సాహసం. పైగా ఆమె పోరాటం తనకు భూమి కావాలనో, ఇల్లు కావాలనో, అమ్మఒడి పథకం కావాలనో, రేషన్‌కార్డు కోసమో చేసింది కాదు. తన చుట్టూ ఉన్న సమాజం మత్తుమందులకు అలవాటుపడి, చిరంజీవులు భవిష్యత్తులో ఎక్కడ మత్తుకు బానిసవుతారోనన్న ఆందోళనతో, సామాజిక బాధ్యత-సామాజిక స్పృహతో చేసిన ప్రయత్నం.

ఇంకో ఆసక్తికరమైన విషయం. గతంలో లక్ష్మి తండ్రి కూడా ఇలాగే, వ్యవస్థల వైఫల్యంపై ఆగ్రహంతో.. ఇలాంటి సామాజిక బాధ్యతతో బొటనవేలు నరుక్కున్న ఏకలవ్యుడు. అంటే లక్ష్మి కుటుంబం ఏస్థాయిలో సమాజం కోసం పరితపిస్తుందో సుస్పష్టం. పోనీ ఆమె ఏ టీడీపీనో, బీజేపీనో, జనసేనకు చెందిన నాయకురాలో కాదు. పార్టీలకు అతీతంగా పోరాడుతున్న ప్రజానాయకురాలు. సమాజంపై ఆమెకున్న తపనలో.. మన ఐఏఎస్,ఐపిఎస్, మంత్రులు, ఎమ్మెల్యేలకు పదోవంతు ఉన్నా సమాజం మరోలా ఉండేదేమో?!

నిజానికి లక్ష్మి సంధించిన అస్త్రం వ్యవస్థల వైఫల్యంమీద. బొటనవేలు నరుక్కున్న ఈ విషాదానికి సిగ్గుపడాల్సింది వ్యక్తులు కాదు. వ్యవస్థలు! కుమిలిపోవలసింది సమాజం కాదు. ఆ సమజానికి మూలస్తంభాలయిన అధికారులు!! ఒక ఆడకూతురు తన పోరాటాన్ని గల్లీ నుంచి ఢిల్లీ వరకూ సాగించిందంటే, అది వ్యవస్థల వైఫల్యమేనన్నది మెడపై తల ఉన్న ఎవరికయినా అర్థమయితీరాలి.

లక్ష్మి అనే ఆడకూతురి పోరాటానికి క లెక్టరో, ఎస్పీనో స్పందించి ఉంటే, ఈ విషాదం జరిగేది కాదు. చాలకాలం టీడీపీ వ్యవస్థలను మేనేజ్ చేస్తుందన్నది జగన్ నుంచి జగ్గారావు వరకూ




చేసిన ఆరోపణ. మరిప్పుడు ఎవరు మేనేజ్ చేస్తున్నారన్నది ప్రశ్న.

దీన్నిబట్టి ఏపీలో వ్యవస్థలు, ఎన్ని కిలోల మత్తుతో తూగుతున్నాయన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అయినా... డీజీపీ కావలసిన ఒక ఐపిఎస్ అధికారినే వేధించి, పోస్టింగు లేకుండా చేసిన పాలకులు... లక్ష్మి అనే ఎలాంటి బలం లేని ఒక మహిళ చేసిన పోరాటానికి, స్పందిస్తుందనుకోవడం భ్రమ.

ఇలాంటి ఏకలవ్య ప్రయత్నాల వల్ల, వ్యక్తులు గాయపడటం తప్ప, వ్యవస్థ అనే మదగజం మేల్కొనదని, లక్ష్మి అనే సగటు మహిళ గ్రహించకపోవడమే అమాయకత్వం. మరి 'నా ఎస్సీలు' అని దీర్ఘాలు తీసే పాలకులు.. అదే ఎస్సీ మహిళ చేయి నరుక్కున్న విషాద ఘటనకు బాధ్యత వహిస్తుందా? అన్నది దళితలోకం సంధిస్తున్న ప్రశ్న. ఈ ప్రశ్నకు జవాబు చెప్పే ధైర్యం జగనన్న సర్కారుకుందా?

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 23, ఏప్రిల్ 2024

## చిటారు కొమ్మన చింత చిగురు

- కేజీ ధర రూ.700



చిటారు కొమ్మన చింత చిగురు.. కేజీ ధర ఎంతంటే?
ఈ సీజన్‌లో చింత చిగురు మార్కెట్ లోకి ఎక్కువగా వస్తుంది. అయితే చింతచిగురు ధర ఇప్పుడు మటన్‌తో పోటీ పడుతోంది. హైదరాబాద్ లోని మెహిదీపట్నం రైతుబజార్ లో కేజీ చింత చిగురు ధర రికార్డు స్థాయిలో రూ. 700 పలికింది. గుడిమల్కాపుర్ రిటైల్ మార్కెట్లో రూ. 500-600 విక్రయించారు. ఏటా సీజన్ లోనే లభించడం, కోయడం కష్టంతో కూడుకున్న పని కావడంతో రైతులు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు.




## హైదరాబాద్‌లో గిగ్ వర్కర్లుగా ఆంధ్రా యువత

- రాహుల్‌గాంధీతో భేటీ

**హైదరాబాద్:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ గిగ్ వర్కర్లతో హైదరాబాద్‌లో సమావేశం అయ్యారు. గిగ్ వర్కర్లు అంటే.. డెలివరీ బాయ్స్, ఈ కామర్స్ డెలివరీలు వంటి పనులు చేసే వారు. బైక్ ట్యాక్సీలను కూడా ఈ జాబితాలో చేర్చవచ్చు. వీరిలో అత్యధిక మంది తము ఏపీ నుంచి వచ్చామని.. అక్కడ ఉద్యోగావకాశాలు, ఉపాధి లేవని వివరించారు. అప్పుడే ఏపీలో ఉన్న నిరుద్యోగ యువత దుస్థితి బయట పడింది.

హైదరాబాద్‌లో ఏ సెంటర్ కైనా వెళ్లండి.. బైక్ ట్యాక్సీ బుక్ చేయండి వచ్చేది ఖచ్చితంగా ఆంధ్రా నుంచి వలస వచ్చిన ఓ నిరుద్యోగి. ఎలాగోలా ఎంతోకొంత తన బైక్ ట్యాక్సీగా వాడుకుని బతుకుదామని వచ్చిన వారే. డెలివరి బాయ్స్‌లో అత్యధిక ఆంధ్రా వాళ్లే. ఇలాంటి గిగ్ వర్కర్లుగా లక్షల మంది యువత హైదరాబాద్ లో ఉపాధి పొందుతున్నారు. వీరంతా ఎందుకు ఇలా హైదరాబాద్ చేరాల్సి వచ్చింది.. గిగ్ వర్కర్లుగా ఎందుకు స్థిరపడాల్సి వస్తోందంటే దానికి కారణం సులువుగానే అర్థమవుతుంది.

ఏపీలో యువ శక్తిని ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వారికి ఉపాధి అక్కర్లేదని ఐదు వేలు ఇస్తే చాలన్నట్లుగా మార్చింది. ఉపాధి అవకాశాల్ని నిర్వీర్యం చేసింది. అనేక పరిశ్రమల్ని




వెళ్లగొట్టింది. అమరావతికి రావాల్సిన కొన్ని వందల కంపెనీలను వెళ్లగొట్టారు.

గత ఐదేళ్లు ఏపీ యువతకు డిజాస్టర్‌గా మారింది. హైదరాబాద్, బెంగళూరులో గిగ్ వర్కర్లుగా యువత భవిష్యత్ పరిమితమవుతోంది.

## కుప్పంలో ఎన్నికల నిబంధనలకు పాతర

- ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కుతున్న వైసీపీ నేతలు
- సహకరిస్తున్న అధికారులు
- నామినేషన్ వేయడానికి కుప్పంలో రెండు కార్లతో ఆర్వో కార్యాలయంలోకి వెళ్లిన ఎమ్మెల్సీ భరత్ భార్యకు గేట్లు తీసి స్వాగతం పలికిన పోలీసులు
- 100 మీటర్ల ముందే ఆగి కారు దిగి వచ్చి చంద్రబాబు నామినేషన్ వేసిన భువనేశ్వరి
- ఎన్నికల నియమావళి ఉల్లంఘునపై కలెక్టర్ కు టీడీపీ నేతల ఫిర్యాదు
- టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు

**మంగళగిరి,మహానాడు:**

ఏపీలో ఎన్నికల నిబంధనలు, ఎన్నికల కోడ్ ను వైసీపీ రౌడీ మూఖలు లెక్కచేయడంలేదని.. ప్రజా స్వామ్యాన్ని వైసీపీ నేతలు గౌరవించడంలేదని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు మండిపడ్డారు.. మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

వైసీపీ నేతలు ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కినా దానికి అధికారులు వంత పాడుతున్నారన్నారు. దానికి ఇవాళ ప్రత్యక్ష సాక్ష్యం కుప్పం ఘటన. ఎన్నికల నిబంధన ప్రకారం వంద మీటర్ల ముందు దిగి వచ్చి , కేవలం ఐదుగురు మాత్రమే రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలోకి వెళ్లి నామినేషన్ వేసే అనుమతి ఉంది. నేడు కుప్పంలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ భార్య దుర్గ , తన భర్త నామినేషన్ వేయడానికి రెండు కార్లలో నేరుగా ఆర్వో కార్యాలయంలోకి వెళ్లడం. వారికి సలాంలు కొట్టి పోలీసులు తలుపులు తీయడం విడ్డూరంగా ఉంది.

ఇటీవల నారా భువనేశ్వరి చంద్రబాబు నామినేషన్ ను 100 మీటర్ల ముందు ఆగి కారు దిగి లోపలికి వెళ్లి నామినేషన్ వేశారు. భరత్ భార్య ఏమైనా భువనేశ్వరి మేడమ్ కంటే గొప్పవారా? నేరుగా కారు ఆర్వో కార్యాలయంలోకి వెళ్లడానికి? ఇలా ఎన్నికల్లో వైసీపీకి అంటకాగితే ఆ పోలీసులు తగిన మూల్యం చెల్లించుకుంటారు. వైసీపీ తొత్తులుగా ఉండి ఇప్పుడు ఎదురులేదనుకుంటే, ఖచ్చితంగా బాధ్యులు అవుతారు ? కుప్పం ఆర్వో కార్యాలయంలోకి వెళ్లిన కార్లు వీడియోలో ఎమ్మెల్సీ చిత్తూరు అని ఉండటం స్పష్టం కనిపించింది.

అక్కడ 100 మీటర్ల నిబంధన ఎక్కడా పాటించలేదు. ఎన్నికల నియమావళిని వైసీపీ నేతలు ఉల్లంఘిస్తున్నా... అక్కడి



పోలీసులు వారికి స్వాగతించడం చాలా దౌర్భాగ్యం. ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాస మూర్తి కూడా లోపలికి వెళ్లాడు. ఇంత పక్కగా వీడియోలు ఉన్నా కలెక్టర్ కు కంప్లేట్ ఇస్తే పరిశీలిస్తామని చెప్పడం సిగ్గుచేటు. కార్లు ఆర్వో ఆఫీసు లోకి రావడంపై అక్కడ ఉన్న అధికారులు, ఆర్వో, కలెక్టర్ కచ్చితంగా సమాధానం చెప్పాలి, దీనిపై స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం.

టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత ఈరోజు నామి నేషన్ వేయడానికి నిర్ణయించిన రూట్ లో ట్రాఫిక్ జామ్ అయినా, పోలీసులు పట్టించుకోలేదు. మరో వైపు తణుకులో టీడీపీ వైసీపీ నేతలు ఇద్దరు ఒకేసారి వెళితే సమన్వయం చేయాల్సిన బాధ్యత పోలీసులు పై ఉంది కానీ పోలీసులు తమకు పట్టనట్లు పూర్తిగా వదిలేశారు. ఇలా వైసీపీతో అంటకాగుతూ ఉంటే అధికారులు చేసే ప్రతి తప్పుడు పని రికార్డ్ అవుతుంది. అధికారులు చేసే తప్పుకు జూన్ 4 తరువాత మూల్యం చెల్లించుకుంటారు.

ఇండి పెండెంట్ లు వచ్చినా, చిన్న చిన్న గ్రూపులుగా వచ్చి నామినేషన్లు వేస్తుంటే, పోలీసులు దిగజారి వ్యవహరిస్తూ మాట్లాడుతున్నారు. వైసీపీతో భుజం భుజం రాసుకుని ఇలా ప్రజలను కించపరిస్తే వారిపై ఖచ్చితంగా చర్యలు ఉంటాయి. ఎలక్షన్ లు అనేవి నిష్పక్షపాతంగా జరిగితేనే ప్రజాస్వామ్యానికి భద్రత ఉంటుంది. పోలీసులు చట్టానికి అనుకూలంగా పనిచేస్తేనే వారికి రక్షణ ఉంటుంది. చట్టాన్ని అమ్ముతానంటే టీడీపీ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. వైసీపీతో అంటకాగి వ్యవహరిస్తున్న పోలీసులు, అధికారులు ఇకనైనా మారాలి. అందరూ చట్టానికి లోబడి పనిచేయాలి అని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు.

## అధికారులకు జగన్ 'రెడ్డి'కార్పెట్!

- ఐఏఎస్‌లు కాకపోయినా ఐఏఎస్ అంత బిల్డప్పులు
- డెప్యుటేషన్‌లో రెడ్లకే జగన్ అందలం
- వారితోనే కావలసిన పనులు
- వారిని తొలగించాల్సిందే
- ఈసీకి ఫిర్యాదు చేస్తాం
- డెప్యుటేషన్ పై వచ్చి జగన్ ఆదేశాలను అమలు చేస్తున్న అధికారులు
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

**మంగళగిరి,**

ఎన్నికలు దగ్గరపడే కొద్దీ మన రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేయడం అధికారులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా డిప్యూటేషన్ పై కేంద్రం నుంచి వచ్చిన కొంతమంది ఐఆర్‌టీఎస్, డిఫెన్స్ లాంటి సంస్థలకు చెందిన కొంతమంది అధికారులు సివిల్ సర్వీస్ డిప్యూటేషన్ ద్వారా రాష్ట్రానికి వచ్చారు. వీరిలో అధిక శాతం రెడ్డి సామాజిక వర్గంవారే.

వీరితోపాటు ఇతర కులాల వారు ఉన్నారు. వీరిలో అధిక శాతం మంది గత 5 సంవత్సరాలుగా వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తు వస్తున్నారు. వీరంతా ఏ విధంగా చేస్తే వైసీపీ ప్రభుత్వానికి ఉపయోగం కలుగుతుందని ఆలోచించేవారే. ఇప్పుడు ఈ డిప్యూటేషన్ పై వచ్చినవారు ప్రభుత్వాధినేతలు చెప్పినట్లే చేస్తున్నారు. వీరు వైసీపీ నాయకులు చెప్పినదానికల్లా తలూపుతూ, చెప్పిందల్లా చేస్తూ వైసీపీకి పూర్తిస్థాయి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు.


### వాసుదేవరెడ్డిని బదిలీ చేసినట్లుగా ఇతర డిప్యుటేషన్ శాఖ అధికారులను బదిలీ చేయాలి

ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ నుండి ఎండీ వాసుదేవరెడ్డిని బదిలీ చేసింది. మిగిలినశాఖల్లో డిప్యూటేషన్‌పై వచ్చి పనిచేస్తున్న వారిని కూడా బదిలీ విషయమై ఈసీ పరిశీలించాలని టీడీపీ కోరుతోంది. ఎందుకంటే వాళ్లు ఆయా కార్పొరేషన్లలో నిర్ణయాత్మక పదవుల్లో ఉంటే ఎన్నికలు సజావుగా సాగవు.

రాష్ట్రంలోని కీలకమైన శాఖలన్నీ డిప్యూటేషన్‌పై వచ్చినవారి వద్దే ఉన్నాయి. వైన్, మైన్, ల్యాండ్, శాండ్, అడ్వర్ టైజ్ మెంట్, ఫైనాన్స్, రెవెన్యూ ఇంటలిజెన్స్, ఇలా కీలకమైన రాబడి వచ్చే శాఖలన్నీ డిప్యుటేషన్ పై వచ్చిన వారి వద్దనే ఉన్నాయి. ఈ శాఖలను రాష్ట్రంలోని ఐఏఎస్ కేడర్ లకు ఇవ్వకుండా ఐఏఎస్ కానివారికి కట్టబెట్టారు. డెప్యూటేషన్ మీద వచ్చిన ఎవరూ ఐఏఎస్ లు కాదు. ఐఏఎస్, ఐఆర్ఎస్ స్థాయి వారు కాకపోయినా తత్సమాన హోదా అని చెప్పి వారిని రాష్ట్రంలో కీలక శాఖల్లో నియమించారు. వైసీపీ ప్రభుత్వం ఇతర రాష్ట్రాల్లోని కొందర్ని ఏరి కోరి ఈ రాష్ట్రానికి తెచ్చుకున్నారు.

### ఐఏఎస్‌లు కాకపోయినా ఐఏఎస్‌లుగా వ్యవహరిస్తున్నారు

ఈ కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ ఎస్ లతోపాటుగా ఇతర తరగతుల ఉద్యోగాలైన డిఫెన్స్, ఐఆర్టీఎస్, పర్సనల్ తదితర శాఖలు ఉంటాయి. వీరిని కూడా



కేంద్ర ప్రభుత్వ స్థాయిలోనే ఎంపికలు జరుగుతాయి. వీరు ఐఏఎస్‌లు కాకపోయినా తత్సమాన సర్వీసులు అని చెప్ప బడింది. వీరిని ఐదు సంవత్సరాల వరకు డిప్యూటేషన్ పై తెచ్చుకోవచ్చని చట్టంలో ఉన్న సౌలభ్యాన్ని వైసీపీ పూర్తిగా వాడుకుంది.

ఐఏఎస్ షార్టేజీలు ఎక్కువగా లేనప్పటికి డైరెక్టు ఐఏఎస్ లు అయితే తమ మాట వినరనే భావనతో వివిధ రాష్ట్రాలలోని తమ వారిని ఏరి కోరి మన రాష్ట్రానికి తెచ్చి పెట్టుకున్నారు. సాధారణ ప్రజలు ఎప్పుడూ పెద్దగా వినని సర్వీసుల నుంచే ఈ డిప్యూటేషన్ కింద వచ్చినవారిలో ఉన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పెద్దల్ని అడ్డం పెట్టుకుని ఇక్కడ చాలా కాలం కీలక పదవుల్లో తిష్ట వేస్తూ 5 సంవత్సరాలుగా రాష్ట్రంలో పాతుకుపోయారు.

ప్రభుత్వంలో ఏది చేయకూడదో అవన్నీ చేస్తూ ప్రభుత్వానికి సహాయం చేస్తూ వస్తున్నారు. ఐఎఎస్ లు అనుభవించాల్సిన వన్నీ వీరు ఐఏఎస్‌లు కాకుండానే అనుభవిస్తున్నారు. వీరికి బాధ్యతలేమీ ఉండవు. హక్కులు మాత్రం అనుభవిస్తుంటారు.

పదవుల్లో వున్నప్పుడు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తే... రాబోయే ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకొంటుందనే భయం కూడా లేదు.ప్రభుత్వం మారితే మనం తిరిగి తమ కేంద్ర మాతృ సంస్థకు వెళ్లిపోవచ్చునే ధైర్యం వీరికి. రెండు మూడు డిప్యుటేషన్ కేసులు నిజమైనవి కావచ్చు.

స్వంత రాష్ట్రంలో కొన్నేళ్ళు పని చేయాలి అనే కోరిక మీద ఉండచ్చు. కానీ అందరూ అలా కాదు. మొత్తం 18 మంది డెప్యుటేషన్ మీద వచ్చిన వాళ్ళలో, 10 మంది ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందినోళ్లే ప్రభుత్వాధినేతలు చెప్పిన పని చేసేస్తూ తమకు డెప్యుటేషన్ ఇచ్చినందుకు లాయల్టీ ప్రదర్శిస్తుంటారు.

ఒక ఏడెనిమిది డెప్యుటేషన్ మీద వచ్చినోళ్ళను వారి పని తీరును పరిశీలిస్తే, వారిని ఎందుకు ట్రాన్స్ఫర్ చెయ్యమని తెలుగుదేశం పార్టీ అడుగుతోందో అర్థం అవుతుంది.

**1.ఎస్. రమణారెడ్డి:**

AP NREDCAP లో ఉండేవారు. సోలార్ పీపీఏల రద్దు వంటి కక్ష సాధింపు చర్యలకు ఈ అధికారి సహకారం ఇందిస్తూ వచ్చారు. వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేలకు దశాబ్దాల పాటు చెల్లుబాటు అయ్యేలా ఒప్పందాలు చేశారు. అరబిందో, ఇండోసోల్ సంస్థలకు లక్ష ఎకరాలకు పైగా సోలార్ ఒప్పందాల కింద కట్టబెట్టారు.

**2. ఏవీ ధర్మారెడ్డి:**

ఈయన డిఫెన్స్ స్టేట్ ఎస్టేట్స్ లో పనిచేశారు. ఈయన గత 18 ఏళ్లలో రాష్ట్రంలో డిప్యూటేషన్ మీద 9 ఏళ్లుగా ఉన్నారు. వచ్చే నెల 14న రిటైర్ అవుతున్న ఈయన కోసం సాక్ష్యాత్తు ముఖ్యమంత్రే, కేంద్ర హోం మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఈయన మూడవసారి సర్వీస్ ఎక్స్‌టెన్షన్ కోసం ఉత్తరం రాశారు. 2023 సెప్టెంబర్‌లో కరుణాకర్ రెడ్డి ఛైర్మన్ కాగానే రూ.1233 కోట్ల కాంట్రాక్టును కేటాయించారు. దేవుడి డబ్బులను లడ్డూలు పంచినట్లు పంచారు.

భక్తుల డబ్బుకు జవాబుదారిగా ఉండాల్సిన ధర్మారెడ్డి, బోర్డు ఛైర్మన్‌తో కలిసిపోయి బడ్జెట్‌తో సంబంధం లేకుండా వందల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చేశారు.

**3. D. వాసుదేవ రెడ్డి :**

IRTS (EC ఇప్పటికే ట్రాన్స్ఫర్ చేసేసింది) మద్యం ద్వారా ఈ అయిదేళ్ళలో లక్షా ముప్పై వేల కోట్లు ప్రభుత్వము సంపాదించింది అంటే, దానికి కారణం వాసుదేవరెడ్డి గారే... నాసిరకం మద్యం తయారీ, సరఫరా... డిష్టిలరీస్‌వి బల వంతంగా లీజ్‌కు తీసుకోవడం డిజిటల్ కరెన్సీని అనుమతించక పోవడం. వైసీపీ నాయకులు సిఫారసు చేసిన బ్రాండ్లకు అనుమతి ఇవ్వడం, అక్రమంగా ప్రతిపక్ష నేతలపై మద్యం కేసులు బనాయించడం లాంటివి ఈయన హయాం లోనే జరిగాయి. నాసిరకం మద్యంతో దాదాపు 3 వేల మంది మరణానికి పరోక్షంగా కారణమయ్యారు. జగన్‌కు ఈయన ద్వారా లక్ష కోట్లకు పైగా ఆదాయం వచ్చిందన్నది వాస్తవం.

**4. V.G. వెంకట రెడ్డి :**

కోస్ట్ గార్డ్ సర్వీసెస్ నుంచి వచ్చారు. AMPDC-VC & MDగా పనిచేస్తున్నారు. అక్రమ మైనింగ్ లో వైకాపా వారికి సహకారం అందించారు. 40 వేల కోట్ల ఇసుక కుంభకోణానికి పూర్తి సహకారం అందించారు. గ్రానైట్ వ్యాపారాలపై కేసులు, APMDC ద్వారా బాండ్లు జారీ చేయించి, 7 వేల కోట్లు ప్రభుత్వానికి బదిలీ మే మాసంలో రెండో విడతలో ఇంకొక 7 వేల కోట్లు ప్రభుత్వానికి బదిలీకి ప్రయత్నం ఇవన్నీ ఈయన హయాంలోనే జరిగాయి.

**5. మధుసూధన రెడ్డి:**

రైల్వే అకౌంట్ సర్వీస్ నుంచి రాష్ట్రానికి డిప్యుటేషన్ మీద వచ్చారు. జగన్ మోహన్ రెడ్డి గారి డైరెక్షన్ లో ఫైబర్ నెట్ వి పూర్తిగా నిర్వీర్యం చేశారు. అసత్య ఆరోపణలతో ప్రతిపక్ష నేత పై కేసు పెట్టడం జరిగింది. భారీగా చార్జీలు పెంచి ఫైబర్ నెట్ ని నిర్వీర్యం చేశారు. వ్యూహం లాంటి రాం గోపాల్ వర్మ సినిమాలను సైతం రాజకీయానికి వాడుకొని ఫైబర్ నెట్ ద్వారా ప్రసారం చేయడం జరిగింది.

**6. చిలకల రాజేశ్వర్ రెడ్డి:**

IRS మంచి deputation మీద ఉన్నారు. ఈయన ప్రతిపక్ష నాయకుల వ్యాపారాల పై డేగ కన్ను వేసి వారిని వేధింపులకు గురి చేశారు. ఆడిటింగ్ సంస్థల పై వేధింపులకు పాల్పడ్డారు. మార్గదర్శి సంస్థపై కూడా వేధింపులు మానలేదు. బ్రహ్మయ్య & CO సంస్థపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం విదితమే.

**7. తుమ్మా విజయ కుమార్ రెడ్డి:**

ఐఐఎస్ అధికారి. ఈయన 2020లో డెప్యుటేషన్ పై రాష్ట్రానికి వచ్చారు. సాక్షి పత్రికకు వేల కోట్లు ఫుల్ పేజీ ప్రకటనలు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారు. సాక్షి ఉద్యోగులకి ప్రభుత్వము ద్వారా వేతనాలు చెల్లించారు.

**8. CS దివాన్ రెడ్డి.:**

ఈయన వైసీపీ నేతలకు తొత్తుగా మారి నాడు నేడు కింద జరిగిన పెద్ద ఎత్తున అవినీతిని అడ్డుకోలేదు. ఈయన హయాంలో YCP కాంట్రాక్టర్లు కోట్లను కొల్లగొట్టారు. అయినా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

**9. రవి శంకర్ నారాయణ్:**

డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌కి డిప్యుటేషన్‌పై వచ్చిన ఈయన తెలుగుదేశం నాయకుల ఇళ్ళపై, ఆఫీసులపై దాడులు చేస్తూ ఇబ్బంది పెట్టారు. కుట్ర పూరితంగా టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారు.

**10. కెవివి సత్యనారాయణ:**

సీఎఫ్ఎంఎస్ సిస్టంని పూర్తిగా నిలుపుదల చేశారు. ఫీఫో మొదటి వచ్చిన వారికి మొదట అనే చెల్లింపులపద్ధతిని ఆపేశారు. చెల్లింపుల సిస్టం ని తన చేతుల్లోకి తీసుకొని వైసీపీ కాంట్రాక్టర్లకు మొదటగా చెల్లింపులు చేశారు. ఆర్థిక వ్యవస్థని మొత్తం అస్తవ్యస్తం చేసేశారు.వైకాపా పార్టీ మనోళ్ళు ఎక్కడున్నారో చూసుకొని వారిని డెప్యుటేషన్ మీద మన రాష్ట్రానికి తీసుకొచ్చింది. తమ వాళ్ళని డెప్యుటేషన్ కింద తెచ్చి పెట్టుకొని వాళ్ళ ద్వారా తమకు కావా ల్సిన పనులు చేయించుకొంటూ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలని గుప్పిట్లో పెట్టుకొన్నారు. వీరిలో మెజారిటీ వ్యక్తులు అనేక సంవత్సరాల కాలం పూర్తయింది కావున వీరిని ట్రాన్స్ఫర్ చెయ్యాల్సిన అవసరం వుంది. వీళ్ళని పర్యవేక్షణ చెయ్యాల్సిన చీఫ్ సెక్రటరీ ప్రభుత్వానికి టన్నుల కొద్దీ లాయల్టీ ని కుమ్మ రిస్తూ జగన్ సేవలో తరిస్తున్నారు.APBCL MD వాసుదేవ రెడ్డి ని బదిలీ చేసిన విధంగానే రమణా రెడ్డి, ధర్మా రెడ్డి, వెంకట రెడ్డి, మధుసూధనా రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, విజయ కుమార్ రెడ్డి తదితరులని బదిలీ చేయాలని, ఇప్పటికే టీడీపీ తరపున డిమాండ్ చేశాము. రేపు ECని కలిసి ఈ మేరకు వీరిని వెంటనే బదిలీలు చేయాలని కోరతాము.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 23, ఏప్రిల్ 2024

## తిరుపతికి రఘురామకృష్ణంరాజు

**తిరుపతి,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ గత నాలుగున్నర ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం, ప్రజలకు జరుగుతున్న అన్యాయన్ని ప్రశ్నిస్తూ... అధికార పక్షం మీద అలుపెరుగని పోరాటం చేస్తున్న నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ విషయం తెలిసిందే. ఎన్నికల్లో తనను గెలిపించాలని ప్రార్థిస్తూ , తిరుమల తిరుపతి వెంకన్న స్వామి ఆశీస్సులు కోసం తిరుపతికి రానున్నారు. 23వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి రానున్నారు.



## పది' ఫలితాల్లో స్టేట్ టాప్ ర్యాంకర్ మనస్వి

**ఏలూరు విద్యార్థిని**



2024 ఏడాది పదో తరగతి ఫలితాల్లో మొత్తం 600 మార్కులకు గానూ 599 మార్కులు సాధించి ఏలూరు జిల్లాకు చెందిన ఆకుల వెంటక నాగ సాయి మనస్వి రాష్ట్రంలోనే టాప్ ర్యాంకర్‌గా నిలిచింది. ఒక్క సెకండ్ ల్యాంగ్వేజ్ (హిందీ) మినహా మిగతా అన్ని సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కులు సాధించింది. హిందీ సబ్జెక్ట్‌లో వందకు 99 మార్కులు వచ్చాయి. ఈ మేరకు మనస్వి ఈ ఏడాది (2024) పదో తరగతి ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది.



## ఏఎస్ఐ ఉమాదేవిపై వేటు

**బీజేపీ అభ్యర్థి మాధవీలతకు హగ్**

**హైదరాబాద్,మహానాడు:**
పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో కొందరి ప్రవర్తన, వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో వారిపై కేసులు నమోదవు తున్నాయి. తాజాగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఘటనలో సైదాబాద్ ఏఎస్ఐ ఉమా దేవిపై వేటు పడింది. ఆమెను సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రచారంలో ఉన్న బీజేపీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మాధవీలతను, ఉమాదేవి ఆలింగనం చేసుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడి యాలో వైరల్ కావడంతో చర్యలు తీసుకున్నారు.



## ఎన్ఆర్ఐలు టిడిపికి మద్దతు ఇవ్వడం దేశద్రోహమా?

- ఎన్ఆర్ఐలను టెర్రరిస్టులుగా చిత్రీకరిస్తున్న వైసీపీ
- జన్మనిచ్చిన నేల రుణం తీర్చుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
- ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డినేటర్ కోమటి జయరాం



**మంగళగిరి,మహానాడు:**
వక్రభాష్యాలు, అసత్యాలు, అబద్దాలు చెప్పడంలో వైసీపీ నేతలు పీహెచ్‌డీలు చేశారు. జన్మనిచ్చిన నేల రుణం తీర్చుకోవాలి, తెలుగు వారి అభివృద్ధికి దోహదపడాలనే ఉద్దేశ్యంతో ఎన్ఆర్ఐలు ఎన్నికల సమయంలో వచ్చి పని చేయాలన్నా నా వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు. ఎన్ఆర్ఐలు ఎన్నికల్లో వచ్చి పని చేయడం నేరమా? తమ కుటుంబం కోసం నెలకు రెండు మూడు లక్షల రూపాయలు సంపాదించుకునే ఎన్ఆర్ఐలు వాటిని సైతం రాష్ట్రం కోసం వదులుకొని వచ్చారనడం తప్పా?

నా వ్యాఖ్యలను వక్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో చేస్తున్న అసత్య, దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎన్ఆర్ఐలు టిడిపి కి మద్ధతు ఇవ్వడం అనేది దేశద్రోహమా? ఎన్ఆర్ఐల్లో అయోమయ్యాన్ని అభద్రత భావాన్ని సృష్టించేందుకే ఇటువంటి అసత్య ప్రచారాలకి కుట్రలు చేస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రవాసాంధ్రుల సమస్యలను తీర్చేందుకు కృషి చేసింది. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు విదేశాల్లో ఉన్నారంటే అందుకు కారణం చంద్రబాబు మాత్రమే. అలాంటి మంచి వ్యక్తిని ఇబ్బందులకు గురి చేసిందే కాకుండా రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చి దోచుకుంటున్న వారికి వ్యతి రేకంగా ఎన్ఆర్ఐలు పని చేయడం వైసీపీ తట్టుకోలేక పోతుంది.

ఎన్ఆర్ఐలను టెర్రరిస్టుల్లా వైసీపీ క్రియేట్ చేస్తుంది. రాష్ట్ర హితం కోసం, తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఎన్నికల్లో పాల్గొని మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం తమ బాధ్యతగా ప్రవాసాంధ్రులు సేవ చేస్తున్నారు. ఎన్ఆర్ఐలపై మీరు చేస్తున్న కుట్రలను నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు.

## పోస్టల్ ఓటు గడువు తేదీ పెంచండి

- వేసవి దృష్ట్యా ఉద్యోగుల ఇబ్బందులు
- ఈసీకి బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ లేఖ

**ధర్మవరం,మహానాడు:**
ఏపీలో ఉద్యోగుల పోస్టల్ ఓటు గడువు పెంచాలని బీజేపీ జాతీయ కార్యదర్శి, ధర్మవరం బీజేపీ అభ్యర్థి వై.సత్యకుమార్ యాదవ్ కోరారు. ఆ మేరకు ఈసీకి ఒక లేఖ రాశారు. ఏపీలో ఎన్నికలు నిర్వహించేందుకు దాదాపు 6 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని.. వారి ఓటును స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా వినియోగించు కోవడానికి కొన్ని నిబంధనలు పెట్టారని అన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటరు దరఖాస్తును స్వీకరించడానికి ఈనెల 22న చివరి తేదీ అని తెలిపారు.ఏపీకి చెందిన పలువురు ఉద్యోగులు వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్నారని వారికి సమయాభావం కారణంగా పోస్టల్ బ్యాలెట్‌ను సమర్పించడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.

ఓటర్లు తమ ఓటును దరఖాస్తు చేసుకోవడానికి, స్వీకరించడానికి ఈనెల 30వ తేదీ వరకు పొడిగించాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి తెలంగాణ రాష్ట్రం, ప్రభుత్వ ఉద్యోగులకు క్యాజువల్ లీవ్‌ను మంజూరు చేసిందని గుర్తుచేశారు.

వేసవి దృష్ట్యా చాలా మంది ఓటర్లు తమ పోస్టల్



బ్యాలెట్‌ను కూడా వేయలేకపోతున్నారని వివరించారు. అందువల్ల వారి పోస్టల్ బ్యాలెట్‌ను వేసే సదుపాయం 13 మే, 2024 తర్వాత మరో నాలుగు రోజుల పాటు పొడిగించాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.

ఈ అంశాలను పరిశీలించి, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా అవసరమైన ఉత్తర్వులను ఇవ్వాలని సత్యకుమార్ కోరారు.కాబట్టి ఈ విషయాన్ని ఈసీ పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థించారు.

## ఆంధ్రలో 'కరణం' గారి రాజకీయం

ఒకప్పుడు గ్రామాల్లో 'కరణం' ఉండేవారు. అప్పటికి గ్రామాల్లో ఉండే రెండు వర్గాలకూ 'కరణం'
గారే సలహాదారు! ప్రత్యర్థి వర్గంపై ఎలా పట్టు సాధించాలో ... ఇరు వర్గాలకు ఆయనే సలహాలు ఇస్తుండేవారు . ఆ విధంగా



ఆ రెండు వర్గాల వారు, వాటి నాయకులు 'కరణం'
గారి కనుసన్నల్లో ఆయన చెప్పు చేతుల్లో ఉండేవారు.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా నడుస్తున్నది'కరణం' గారి రాజకీయమే! ఆంధ్రాలోని ఇరు పార్టీలు, ఢిల్లీ నాయకుల అభిమతానికి అనుగుణంగా నడుచుకునేటట్లుగా శాసిస్తున్నారు.

### 'కరణం' గారి వ్యూహాలు

1. చాణిక్య రాజకీయంలో అత్యంత ముఖ్యమైనది స్నేహితుడిని, ఆప్తుడిని , నమ్మకస్తుణ్ణి దూరంగా ఉంచినా పర్వాలేదు... కానీ శత్రువు మాత్రం ఎప్పుడూ తమ కంటి ముందు , తమ పక్కనే ఉండే విధంగా చూసుకోవడం! తద్వారా అనుక్షణం వారిని పర్యవేక్షించడానికి , పక్కకు పోకుండా కట్టడి చేయడానికి అనువుగా ఉంటుంది.

ఈ నియమాన్ని వాడి , ఆంధ్ర లో కూటమిని ఏర్పాటు చేసుకున్నారు. అలా అయ్యేటట్లు చేయడంలో పావులు చక్కగా, చాకచక్యంగా కదిపారు.

2. పాము తన పిల్లలను తానే తింటుంది

తెలంగాణలో ఎన్నికల ముందు బండి సంజయ్ నాయకత్వంలో బాగా దూకుడుగా ఉన్న కాషాయం పార్టీ .... హఠాత్తుగా బండి సంజయ్‌ని తప్పించింది. కారణం త్రిముఖ పోటీలో కాంగ్రెస్ లాభపడుతుందేమో అని, దానిని నిరోధించడానికి ... గులాబీ పార్టీకి సహాయం చేసింది. అసలు ఉద్దేశ్యం కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా ఉండటం కోసం . పాము తన పిల్లల్ని తానే తిన్నట్లుగా... పార్టీని రేసుగుర్రంలా పరిగెత్తిస్తున్న నాయకుడిని హఠాత్తుగా తప్పించారు.

అలాగే ఇప్పుడు ఆంధ్రాలో కాంగ్రెస్ బలపడకూడదని , అలా జరగాలంటే ప్రస్తుత అధికార పార్టీ అధికారంలోకి రావడం గానీ , లేక ఒక వేళ ఓడిపోతే గౌరవప్రదమైన సీట్లు రావడం గానీ (60 నుండి 70 సీట్లు ) జరగాలని కాషాయం వారి ప్రణాళిక.

అందుకే 'పేట 'సభలో అధికార పార్టీని ఏమాత్రం విమర్శించకుండా జాగ్రత్తపడి రాష్ట్రంలో డిపాజిట్లు కూడా లేని కాంగ్రెస్ పార్టీని.. వారి కూటమిని విమర్శించడానికి చాలా సమయం వెచ్చించారు గౌరవ ఢిల్లీ పెద్దలు!! .

తామొకటి తలిస్తే - దైవం మరొకటి తలచినట్లుగా

తెలంగాణ ఎన్నికల్లో తమ పార్టీని తాము ఆత్మార్పణ చేసుకున్నా కూడా ..... వ్రతం చెడినా ఫలితం దక్కనట్లుగా ... అక్కడ కాంగ్రెస్ గెలిచింది. కాంగ్రెస్ గెలవటాన్ని ఢిల్లీ పెద్దలు అంతగా ఆహ్వానించలేకపోయారు.

తెలంగాణలో జరిగినట్లుగా... ఆంధ్రప్రదేశ్లో జరగకూడదని తలంచిన ఢిల్లీ పెద్దలు, ఆంధ్రలో అధికార పార్టీకి కావలసిన అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నారు. అదే విషయాన్ని అధికార పార్టీ వారు మేము పైన అన్నీ మాట్లాడుకున్నాం! అంతా సెట్ చేసుకున్నామని... ప్రభుత్వ అధికార గణానికి విస్పష్టంగా



చెప్పారు.

అందువలన... ఊరికే ఊసుపోక మీడియాలో సిఎస్ మార్పు, డిజిపి మార్పు, ఇంటెలిజెన్స్ ఐజి మార్పు అని ఊకదంపుడుగా చెప్పుకోవడం, రాసుకోవడం తప్ప .... అక్కడ ఏమీ జరగదని రాష్ట్ర ప్రజలకు కూడా అర్థం అయిపోయింది. ఎందుకంటే 'కరణం' గారి రాజకీయం అట్టా ఉంటది మరి! వారు చావగొట్టి చెవులు మూస్తారు సుమీ !!

నామినేషన్ల గడువు అయిపోయిందాకా చూద్దాం చేద్దాం !! అంటారు. తర్వాత అధికార పార్టీకి పూర్తిగా ఫ్రీ హ్యాండ్ ఉంటుంది.

ఎందుకంటే ఒకవేళ కూటమి సభ్యులు రెబెల్ క్యాండిడేట్లుగా నామినేషన్ వేయకుండా అడ్డుకోవడానికి నామినేషన్ ల పర్వం ముగిసిందాక ఇలా కాలయాపన చేస్తూ చూద్దాం ! చేద్దాం ! పరిశీలనలో ఉంది అని అంటుంటారు. వారి రాజకీయ చతురత అమోఘం అద్వితీయం!

ఏది ఏమైనా ఈసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలు గెలుస్తారో (లేక) ఢిల్లీ పెద్దల 'కరణం'గారి రాజకీయం గెలుస్తుందో వేచిచూద్దాం!

**-దామోదర ప్రసాద్ పటకమూరు**

## వామ పాము.. జర్మన్ కమ్యూనిస్టు.. ఒక కాంగ్రెస్

మార్చ్ నెల 1933లో రీచ్ స్టాగ్ భవనం..అంటే జర్మనీ పార్లమెంటు భవనానికి నిప్పు పెట్టాడు... తగలబడి పోతున్న పార్లమెంటు భవనాన్ని రక్షించడానికి విపరీతంగా శ్రమించాల్సి వచ్చింది... అంతకుముందు నాలుగు వారాల క్రితమే హిట్లర్ జర్మనీ ఛాన్సలర్ అయ్యాడు.

తిక్కలేచిన హిట్లర్ దాన్ని ఉపయోగించుకుని , జర్మనీ లో ప్రజాస్వామ్యం రద్దు చేసి పారేసి...హింస మొదలు పెట్టాడు. హిట్లర్ కూడా ఇక్కడి ఇందిరా గాంధీ లాగే, ఎమర్జెన్సీ పెట్టేసి...ప్రతిపక్ష నాయకులను జైళ్లలో కుక్కేసిన బాపతు. తరువాత ఆ లుబ్బె కి మరణ శిక్ష విధించారు.

అయితే ఎప్పటిలాగే కమ్యూనిస్టులు, ఆ నిప్పు పెట్టింది నాజీ లే అని ప్రచారంలో పెట్టి...ఒక సందిగ్ధాన్ని ప్రపంచ చరిత్రలో వదిలేశారు. అదే మొన్నామధ్య కొందరు భారత పార్లమెంటు భవనంలో నిప్పు పెట్టడానికి ట్రై చేశారు... గుర్తొచ్చిందా?



అంటే సేమ్ ఇక్కడ కూడా అలాగే ప్రోవోక్ చేసే పని చేశారన్న మాట... ఈ వామ పాములు చరిత్ర అర్థం చేసుకోవడం లో ఎప్పుడూ...చారిత్రిక తప్పిదాలు చేస్తూనే ఉంటారు..

జర్మనీని...భారత్ ను పోలిక తెచ్చి...మెజారిటీ వాదం అత్యంత ప్రమాదకారి అంటూ తలతిక్కల మూర?పు వాదనలు వినిపించి ఇక్కడా అదే జరుగుతుందంటూ ప్రచారంలో పెడుతూ ఉంటారు.

వాళ్ళూ అదే భ్రమలో ఉండి...అవే చెత్త ప్లాన్లు అమలు చేస్తూ ఉంటారు...

సోషల్ మీడియా యుగంలో ...ఇంతలా టెక్నాలజీ పెరిగిన ఇప్పుడు కూడా....అదే తరహా వ్యూహాలు..

ఆ ట్రాప్ లో మోడీ పడలేదు.

హిందుత్వ జాతీయవాదులు అస్సలు పడరు.

దాంతో...

రాహుల్ నుంచీ...కడియం శ్రీహరి వరకూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది అంటూ ఒకటే గబ్బు పాట...మొదలు పెట్టారు.

ప్రజాస్వామ్యం అంటే పడని కమ్యూనిస్టుల పాట.

రామచంద్ర గుహ అట...చరిత్ర కారుడట...ఆ కొద్ది మనిషీ అదే వాగుడు.

అంటే ఇప్పుడు ఏం చేయాలి మరి?

ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే... రాజ్యాంగాన్ని కాపాడాలంటే...

కేజ్రీ నీ... కవితను...సోరేన్ ను...ఇతర రాజకీయ అవినీతి నిందితులను వెంటనే విడుదలచేయాలి...

శివ కుమార్ ను...కేసీఆర్ ను..జగన్ ను...రేవంత్ ను ఇలా ఎవ్వరినీ కేసుల పేరుతో ఇబ్బంది పెట్టొద్దు.

ఈ డి.. సీ బీ ఐ వంటి సంస్థలను రద్దు చెయ్యాలి.

ఓటింగ్ మెషిన్లను తీసేసి...కాగితాల మీద పేరు వ్రాసి ఇచ్చే పద్ధతి తీసుకు రావాలి.

రాజకీయ కుటుంబాలకి రాష్ట్రాల్లో వెంటనే అధికారం బదలాయించాలి.

కేంద్రంలో నెహ్రూ గాంధీ కుటుంబానికి అధికారం అప్పజెప్పాలి.

కమ్యూనిస్టులను తిరిగి అన్ని నామినేటెడ్ పోస్టుల్లోనూ వెంటనే నియమించాలి.

370 అధికరణం పునరుద్ధరించి...కశ్మీర్ లోకి పాకిస్తాన్ వారిని యధేచ్ఛగా అనుమతించాలి.

దేవాలయాల ప్రక్కనే మసీదులన్నీ బాబర్ అక్బర్ ఔరంగ జేబ్ పేర్లతో ఉద్ధరించాలి.

చర్చిలకు ఖర్చుల కోసం ప్రత్యేక నిధిని హిందూ దేవాలయాల నుంచి ఏర్పాటు చేయాలి..

జడ్జీలుగా పూర్తి పారదర్శకంగా ఫెడరల్ ఆకాంక్షలకు అనుగుణంగా...ఇండీ కూటమి సూచించిన వారినే నియామకం చెయ్యాలి.

వందే భారత్ వంటి రైళ్ళను తీసేసి...అన్నీ పాసింజర్ రైళ్ళను నడపాలి.

డిజిటల్ పేమెంట్ తీసేసి...నగదు పద్ధతుల్లోకి వ్యవస్థను మార్చేయాలి.

నక్సలైట్లే దేశభక్తులని ప్రచారం చేయాలి.

అదన్నమాట సంగతి.

పార్లమెంట్ లో పొగ పెట్టినది ఫెయిల్ అవడంతో...ప్రజల్లో ఈ నిప్పు మొదలు పెట్టారు.

అది ఆరిపోతుంది...

ఎందుకంటే ఇది గోబెల్స్ యుగం కాదు...

జైహింద్!

**- కిస్మత్**

## వడదెబ్బతో కిందపడి ఏఎస్ఐకు తీవ్రగాయాలు

**అన్నమయ్య జిల్లా కురబలకోట:**
చిత్తూరు జిల్లా తంబళ్లపల్లికి ఎన్నికల విధులకు వెళుతున్న ఏఎస్ఐ సుబ్రహ్మణ్యంకు ఆదివారం వడదెబ్బ తగిలి వాహనంపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లి ట్రాఫిక్ ఏఎస్ఐ ఎన్నికల విధుల కోసం ఎన్నికల విధుల కోసం తంబళ్లపల్లికి వెళుతుండగా కురబలకోట మండలం ముదివేడు క్రాస్ దగ్గర వడదెబ్బ తగల డంతో రోడ్డుపై పడి తీవ్రంగా గాయ పడ్డాడు. అదే సమయంలో మదనపల్లికి వస్తున్న లోకేష్ అనే యువకుడు తన కారులో ఆయనను మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 23, ఏప్రిల్ 2024

# రాష్ట్రంలో మైనార్టీలకు రక్షణ కరువు

- జనసేన కార్యకర్తపై దాడి అమానుషం
- ఏ రోజైనా సీఎం స్పందించారా?
- టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్

**మంగళగిరి,మహానాడు:**



నంద్యాల పార్లమెంట్ పాణ్యం నియోజకవర్గం తడకనపల్లి గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ కార్య క్రమంలో పాల్గొన్న జనసేన కార్యకర్త సలాం అనే యువకుడిపై వైసీపీ రౌడీ మూకలు అమానుషంగా దాడి చేయటాన్ని టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ ఖండిరచారు. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీతో పొత్తును తెరపైకి తెచ్చి రాష్ట్రంలో ముస్లింలను భయపెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనారిటీలపై దాడులపై ఒక్క రోజు అయినా సీఎం జగన్ స్పందించిన పాపాన పోలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఓర్చుకోలేకనే సలాంపై దాడి చేశారన్నారు. 2019–24 వరకు వైసీపీ తెరవెనుక బీజేపీతో అంటకాగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి సీఏఏ, ఎన్‌ఆర్‌సీకి మద్దతు పలుకుతున్నామని బహిరంగంగా పార్లమెంట్ సమావేశాల్లో ప్రకటించింది వాస్తవం కాదా? సమాధానం చెప్పాలని కోరారు. మీ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. ఏం అభివృద్ధి, సంక్షేమం చేశారో చెప్పకుండా మరోసారి ప్రజలను మభ్యపెడుతున్నారు...మీ తాట తీసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారన్నారు. మీ అరాచ కాలకు తట్టుకోలేక రాష్ట్రంలో ఎంతోమంది బలయ్యారన్నారు. 2014లో బీజేపీతో పొత్తు ఉన్నప్పటికీ దేశంలో మొట్టమొదటి సారిగా ఇమాంలకు రూ.5 వేలు, మౌజన్లకు రూ.3 వేలు జీతాలు ఇచ్చిన ఘనత నారా చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రంజాన్ తోఫా, దుకాన్–మకాన్, మసీద్ మరమ్మతులకు నిధులు, మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య వంటి కార్యక్రమా లు బీజేపీతో పొత్తులో ఉన్నప్పుడే చంద్రబాబు ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. 120 ఎకరాలు ఉర్దూ యూనివర్సిటీకి స్థలం కేటాయించి 60 శాతం పూర్తి చేసిన ఘనత చంద్రబా బుదన్నారు, కడపలో రూ.25 కోట్లతో హజ్ హౌస్ నిర్మిస్తే దానిని కోవిద్ సెంటర్ కింద మార్చి వైసీపీ ప్రభుత్వం మైనార్టీలతో చెలగాటమాడిరదని విమర్శించారు. కరెంటు బిల్లులు తొమ్మిది సార్లు పెంచి రాష్ట్ర ప్రజల నడ్డి విరిచారని మండిపడ్డారు. పన్నుల బాదుడు, గ్యాస్, ఆర్టీసీ చార్జీలతో ప్రజలపై భారం మోపి దోచుకుంటోందని, రెవెన్యూ శాఖలో ఎన్నిసార్లు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచారో సబ్ రిజిస్ట్రార్లు కూడా చెప్పలేని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు.


## జగన్ పాలనలో అరాచకాలపై
# వేలు నరుక్కుని మహిళ నిరసన

- దేశ రాజధాని ఢిల్లీలో కలకలం
- ఇండియా గేట్ ఎదుట ఘటన
- ప్రత్తిపాడులో మాఫియాను అరికట్టాలని వినతి

**న్యూఢిల్లీ, మహానాడు:**

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అరాచకాలపై చేతి బొటన వేలు నరుక్కుని ఓ మహిళ నిరసన తెలిపింది. ఈ ఘటన ఢిల్లీలో కల కలం సృష్టించింది. గుంటూరు రూరల్‌కు చెందిన ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు అయిన కోపూరి లక్ష్మి ప్రత్తిపాడులో ఉంటోంది. నియోజకవర్గంలో జరుగుతున్న అరాచకాలపై ప్రధాని, రాష్ట్రపతి, సుప్రీంకోర్టు సీజేఐకు వినతిపత్రం ఇచ్చేందుకు సోమవారం ఢిల్లీ వచ్చింది. ఈ సందర్భంగా ముందుగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రత్తిపాడులో మహిళలతో గంజాయిని అమ్మిస్తున్నారని, ఫోర్జరీ చేసి భూముల రికార్డులను మారుస్తు న్నారని, మహిళలను బెదిరిస్తూ దాడులకు పాల్పడుతున్నారని వివరించింది. మాజీ హోంమంత్రి సుచరిత అనుచరుల అక్రమాలపైనా ఏకరువు పెట్టింది. అనంతరం ఇండియా గేట్ దగ్గర ఏకలవ్య దీక్ష అంటూ బొటన వేలు నరుక్కుంది.

మహిళలకు న్యాయం జరగాలనే, రాష్ట్రంలో అరాచకాలను



వివరించేందుకే ఈ పనిచేశానని, ఈ పని చేసినందుకు తప్పుగా భావించవద్దని కోరారు.

### వేలు కోసుకుంటే స్పందిస్తారా?
### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

వేలు నరుక్కున ఘటనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్పందించారు. వైకాపా అరాచ కాలు, అవినీతిపై పోరాడుతున్న ఉద్యమకారిణి మీరు... ఢిల్లీలో వైకాపా అక్రమాలను ఎలుగెత్తి చాటుతున్నారు. సొంత బాబాయ్ గుండెలను చీల్చిన వారు... మీరు వేలు కోసుకుంటే స్పంది స్తారా? నిరసన తెలియజేయడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. ఇటువంటి చర్యలకు పాల్పడవద్దు. అసుర పాలన అంతానికి అంతా కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు.

# త్రిబుల్ ఇంజన్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కూటమిదే విజయం
- రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి
- నిడదవోలులో ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

**నిడదవోలు, మహానాడు**

తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో 2024సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిడదవోలు నియోజకవర్గంలో రాజ మహేంద్రవరం పార్లమెంట్ జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురం దేశ్వరి విజ్జేశ్వరం గ్రామం నుండి ప్రచారాన్ని ప్రారంభించారు..

ఆమెతోపాటు నిడదవోలు నియోజకవర్గ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్, నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బూరుగుపల్లి శేషారావులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. విజ్జేశ్వరం నుండి మొదలైన ఈ రోడ్



షోకి విశేష స్పందన లభించింది. ఇదే రోజు రాజమండ్రి పార్ల మెంటరీ ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి పుట్టినరోజును పురస్కరించుకుని ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలను సంబరాలు అంటించారు. పెద్ద ఎత్తున ఎన్టీఆర్ అభిమానులు ఈకార్యక్రమానికి హాజరయ్యారు

ఎన్నికల ప్రచారంలో భాగంగా విజ్జేశ్వరం, గోపవరం, పురుషోత్తపల్లి, సమిశ్రగూడెం డి. ముప్పవరం, కలవచర్ల, మునిపల్లి, పెండ్యాల గ్రామాలలో తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రచారంలో భాగంగా మహిళలు అడుగడుగునా మంగళ హారతులు పట్టారు.



ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంటరీ అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. కమలం గుర్తుపై ఓటు వేసి తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని అదే విధంగా గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కందుల దుర్గేష్‌ను నిడదవోలు ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఉమ్మడి పార్టీల కలయికతోనే ఈ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పురందేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,భారతీయ జనతా పార్టీ, మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సజ్జల 'చిరు' విమర్శలు
# వైసీపీకి శాపం కానుందా?

### సజ్జల వ్యాఖ్యలపై కాపులు సీరియస్
### కాపుల పునరేకీకరణకు కారణమవుతున్న సజ్జల

(ఘంటా వీరభద్రరావు)

మెగాస్టార్ చిరంజీవిపై.. వైసీపీ ప్రధాన కార్యదర్శి, సర్కారు సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు చేసి తప్పు చేశారా? సజ్జల వ్యాఖ్యలు.. ఇప్పటివరకూ మౌనంగా ఉన్న చిరంజీవి అభిమానులను, ఎన్డీఏ కూటమి విజయంలో ప్రధాన పాత్ర పోషించేందుకు కారణమవుతున్నాయా? అంతకుమించి.. కాపులలో పునరేకీకరణకు సజ్జల వ్యాఖ్యలు కారణమవుతున్నాయా? సజ్జల వ్యాఖ్యలు కాపులలో వైసీపీ అంతానికి దారితీస్తున్నాయా? చిరంజీవిపై వ్యాఖ్యలతో వైసీపీ ఏరికోరి తలనొప్పి తెచ్చుకుందా? ఇదీ ఇప్పుడు ఏపీలో హాట్ టాపిక్.

చిరంజీవి ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతు ప్రకటించగానే వైసీపీ విషం చిమ్మడం ప్రారంభించింది. సజ్జల రామకృష్ణా రెడ్డి కూడా విచిత్రంగా స్పందించారు. ఆయన తీరు చూసి సోషల్ మీడియాలో కూడా చిరంజీవిపై ఘోరమైన వ్యాఖ్యలు చేయడం ప్రారంభించారు వైసీపీ నేతలు. అసలు చిరంజీవి తన సోదరుడికి కాకుండా మరెవరికి మద్దతిస్తారని వైసీపీ నేతలు అనుకుంటారో వైసీపీ నేతలకూ అర్థం కాదు.

చిరంజీవిని అధికారం చూపించి బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నం చేశారు. కానీ ఆయన మధ్యస్థంగా ఉండి పోయారు. ఎన్నికల సమయంలోనూ అలాగే ఉండిపోవాలని అనుకున్నారు. కానీ చిరంజీవి తమ్ముడికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని మరోసారి నిరూపించారు. ఆయన



జనసేన పార్టీకి రూ.ఐదు కోట్ల విరాళం ఇచ్చినప్పుడే .. కూటమికి మద్దతిచ్చారని అర్థమైపోతుంది. ఇప్పుడు కూటమి ఏర్పాడటం మంచి పరిణామం అని.. తన సన్నిహితులైన వారికి ఓటు వేయాలని కోరారు. ఇదే తప్పన్నట్లుగా చిరం జీవిపై వ్యక్తిగత దాడికి దిగుతున్నారు వైసీపీ నేతలు.

చిరంజీవి నుంచి వైసీపీ మద్దతు ఆశించడం లేదా ఆయన తటస్థంగా ఉడిపోవాలనుకోవడం వైసీపీ అత్యాశ. ఎందుకంటే జగన్ రెడ్డి సొంత చెల్లి కూడా ఆయనకు మద్దతుగా లేరు.

ఆయనను ఓడించాలని పిలుపునిస్తున్నారు. అలాంటిది ప్రత్యర్థి పార్టీ నేత సోదరుడు.. అదీ కూడా ఆయన కుటుంబ సభ్యుడ్ని ఘోరంగా కించ పరుస్తున్న ముఖ్యమంత్రిపై చిరంజీవి కనీసం సాఫ్ట్ కార్నర్ కూడా ఉండదు. ఇంకా రెచ్చగొడితే ఆయన జగన్ పై ఘాటు వ్యాఖ్యలు చేస్తే.. వైసీపీ నేతలకు తల ఎక్కడ పెట్టుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో
# భారీ దోపిడీ

- భాస్కర్‌రెడ్డి, ద్వారంపూడిలతో తతంగం నడిపిన జగన్
- మిల్లర్లతో కుమ్మక్కు...కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు రేషన్ బియ్యం
- దోపిడీ విలువ రూ.50 వేల కోట్లు..అనధికారికంగా లక్ష కోట్లు
- కేంద్ర నిధులు, టీడీపీ పాలనలో ఇచ్చిన సరుకులకు కుచ్చుటోపి
- 18 రకాల నిత్యావసరాలు హాంఫట్
- పండుగలకు కూడా పేదలపై పక్షపాతం
- కూటమి నేతలు మర్రెడ్డి, లంకా దినకర్, శివశంకర్

**మంగళగిరి, మహానాడు:**

ప్రజా పంపిణీ వ్యవస్థలో జగన్ భారీ దోపిడీకి పాల్పడ్డారని కూటమి నేతలు ఆరోపించారు. టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం బియ్యం మాఫియాపై ఎన్డీఏ నేతలు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, లంకా దినకర్, శివశంకర్‌లు మీడియా సమావేశం నిర్వహించారు. పేదలకు ఇవ్వాల్సిన సరుకులకు జగన్ కుచ్చుటోపి పెట్టి భారీ దోపిడీకి పాల్పడి వారి పొట్ట కొట్టాడని మండిపడ్డారు. జగన్‌రెడ్డి తొత్తులతో ప్లాన్ చేసి మిల్లర్లతో కుమ్మక్కై రేషన్ సరుకుల పంపిణీ కోసం కొనుగోలు చేసిన వాహనాల్లోనే అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తూ కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి చేసి కోట్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రేషన్ వాహనాల్లోనే తరలింపు

తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలో 50 శాతం సబ్సిడీతో రేషన్ దుకాణాల్లో సరుకులు అందిస్తే.. అధికారంలో వచ్చిన వెంటనే రేషన్ సరుకు ల్లో కోత పెట్టిన ఘనుడు జగన్ రెడ్డి అని మండిపడ్డారు. కందిపప్పు, పంచదార ధరలు పెంచి దోచుకున్నాడని ఆరోపించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాదిరిగానే రేషన్ సరుకుల్లో దోపిడీకి తెరలేపారని ధ్వజమెత్తారు. ద్వారంపూడి, భాస్కర్‌లు మిల్లర్లతో కుమ్మక్కై కాకినాడ కేంద్రంగా ఆదానీకి అప్పగించిన పోర్టు ద్వారా రేషన్ బియ్యాన్ని విదేశాలకు తరలిస్తూ వేల కోట్లు దోచుకున్నారని తెలిపారు. సంచుల పేరుతో అనుంగ కంపెనీకి 750 కోట్లు దోచి పెట్టా రన్నారు. రేషన్ బియ్యం అక్రమ తరలింపులో రేషన్ వాహనాల పాత్ర కీలకంగా ఉందన్నారు.

పేదలకు పండుగలను దూరం చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అన్నారు. పండుగ రోజు కడుపు నిండా తినేందుకు 18 రకాలు సరుకులను ఉచితంగా ఆనాడు చంద్రబాబు అందిస్తే వాటిని మాయం చేసి దోచుకున్నారన్నారు. నాడు సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ అప్పు 10 వేల కోట్లు ఉంటే నేడు దాన్ని 30 వేల కోట్లకు పెంచారు. వేల కోట్లు అప్పులు చేసినా, కేంద్రం నుంచి పెద్దఎత్తున నిధులు వచ్చినా పేదలకు ఇచ్చిన సరుకులు ఏమీ లేవని, దీనిని బట్టి ఎంత దోపిడీ జరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. అప్పులు పెంచుకుని దోపిడీకి తెరలేపారని వివరించారు.

దాదాపుగా 50 వేల కోట్లను ద్వారంపూడితో కలిసి జగన్ దోచుకున్నాడన్నాడని ఆరోపించారు. అనధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు దోచుకున్న సొమ్ము లక్ష కోట్ల వరకు ఉంటుందని తెలిపారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు.

### 18 లక్షల టన్నుల నుంచి...31 లక్షల టన్నులకు...

జనసేన ప్రనధాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ కేంద్రం సహాయంతో అందుతున్న సబ్సిడీ సరుకులను దోచుకుని ప్రజా పంపిణీ వ్యవస్థను వైసీపీ నాశనం చేసింది. రాష్ట్రానికి 39 వేల కోట్లు కేంద్రం అందించింది. ఒక కిలో బియ్యానికి రాష్ట్రం ఇచ్చేది కేవలం ఒక్క రూపాయి మాత్రమే. కేంద్రం ఇచ్చేది రూ.37 రూపాయలు. లబ్ధిదారులకు ఇస్తున్నామని చెప్పి మిల్లర్లతో కుమ్మక్కై ప్రభుత్వంలో ఉన్న అధికారులతో కలిసి పెద్ద స్కామ్‌కు జగన్‌రెడ్డి తెరలేపారు. 2018–19లో కాకినాడ పోర్టు నుంచి 18 లక్షల మెట్రిక్ టన్నులు ఎగుమతి అయితే 2020–21లో 31 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగిపోవటం చూస్తే దోపిడీ ఎలా జరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రజా వ్యవస్థను



మెరుగు పరిచేందుకు రేషన్ వాహనాలు కొంటే గత ప్రభుత్వం కంటే రేషన్ తీసుకునే లబ్ధిదారుల సంఖ్య పెరగాల్సి పోయి తగ్గిపోయిందన్నారు. భాస్కర్‌రెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ప్రెసిడెంట్‌గా.. దొంగ చేతికి తాళం ఇచ్చి దోచుకున్నారు. సాక్షాత్తు పార్లమెంట్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ రూ.2 వేల కోట్లు ఏపీలో పక్కదారి పట్టిందని చెప్పారు. అయినా సిగ్గు లేకుండా వేసీపీ నేతల దోపిడీ మాత్రం ఆగలేదు. మిల్లర్లు ఫేక్ బ్యాంక్ గ్యారంటీ చలానా స్కామ్ బయట పడిరది. మిల్లింగ్ చార్జీలు ఇస్తూ మిగిలిన వాటిని ఎగ్గొట్టిన వైనం బయటపడిరది. నెల్లూరు జిల్లాలో ఒక కంప్యూటర్ ఆపరేటర్ సంధ్యపూడి శివకుమార్ అనే వ్యక్తి రూ.29 కోట్లు మళ్లించి న వైనం చూస్తేనే దోపిడీ ఏ మాత్రం జరిగిందో అర్థం అవుతుంది. దాంట్లో శివకుమార్ ఖాతాకే 10 కోట్లు వెళ్లింది. దీనిపై కేంద్రం పూర్తి విచారణ చేపట్టాలని కోరారు.

### జగన్ సూత్రధారి...ద్వారంపూడి పాత్రధారి

బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ.. బియ్యం మాటున రాబంధుల్లాగా వైసీపీ నేతలు దోచుకుంటున్నారు. జగన్ కనుసన్నలో జరిగిన అవినీతి అక్షరాలు రూ.50 వేల కోట్లకు పైమాటే. సివిల్ సప్లయీస్ ద్వారా చేసిన అప్పుల్లో అధిక భాగం అవినీతిమయం. గత ఎన్నిక ల్లో సన్న బియ్యం ఇస్తానన్న జగన్‌రెడ్డి ఉన్న బియ్యాన్ని దోచుకుని దండుకుంటున్నాడు. రాష్ట్రంలో బియ్యం మాఫియా సూత్రధారి జగన్ అయితే... పాత్రదారి ద్వారంపూడి చంద్రశేఖ ర్‌రెడ్డి. బంధువులతో ద్వారంపూడి సులువుగా బియ్యం మాఫియాకు తెరతీశారు. కేంద్రం ఉచి తంగా ఇస్తున్న బియ్యాన్ని రీ సైక్లింగ్ చేస్తూ ద్వారంపూడి కింగ్ పిన్‌గా విదేశాలకు తరలిస్తున్నా రు. ఒక్క గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద గత ఐదేళ్లలో రూ.22 వేల కోట్ల విలువైన బియ్యాన్ని కేంద్రం రాష్ట్రానికి ఇచ్చింది. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ కింద గడిచి ఐదేళ్లలో రూ.46 వేల కోట్లు కేంద్రం ఏపీకి ఇచ్చింది. కేంద్ర ఇస్తున్న సబ్సిడీ చాలడం లేదని సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ద్వారా ఏపీ అప్పులు చేసింది.

ఆ అప్పులతో వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని వివరించారు. మొత్తంగా ఐదేళ్లలో ప్రజా పంపిణీ వ్యవస్థకు లక్ష కోట్లు వచ్చాయి. దాంట్లో 50 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మిగిలిన రూ.50 కోట్లు ఏ పంది కొక్కులు మెక్కాయి? కేంద్రం ఏపీలో 89 లక్షల కుటుంబాలకు సహాయం చేస్తుంది.

జగన్ మాత్రం రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని బీపీఎల్ ఫ్యామిలీలో చూపిస్తున్నారు. జగన్ రెడ్డి కూడా బీపీఎల్ ఫ్యామిలీలో భాగమేనా? అని ప్రశ్నించారు. పేదల కడుపు కొడుతున్న జగన్ రెడ్డిని ఇంటికి పంపడానికి మరో 25 రోజులే ఉందని కూటమిని అఖండ మెజార్టీతో గెలిపిం చాలని పిలుపు నిచ్చారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 23, ఏప్రిల్ 2024

# కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఏం చేశారో అడగండి

- ప్రతి క్షణం ప్రజల కోసమే పనిచేశా...
- దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు ఇవి
- ఆలోచించి ఓటు వేయండి..మంచి వారిని ఎన్నుకోండి
- కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్

హుస్నాబాద్, మహానాడు:

ఏనాడూ ఎంపీ పదవిని ఆస్తులు సంపాదించడానికి వాడుకోలేదు.. ప్రతి క్షణం ప్రజల కోసం పోరాడేందుకే సమయాన్ని వెచ్చించా...ప్రతి నిమిషం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేశారు.. గత ఐదేళ్లలో నేను ఏం చేశానో... కాంగ్రెస్, బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ఏం చేశారో ఆలోచించండి. ఇక్కడున్న మంత్రి గత ఐదేళ్లలో ఏం చేశారో బేరీజు వేసుకోండి అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ కోరారు. సోమవారం హుస్నాబాద్ వచ్చిన ఆయన స్థానిక బార్ అసోసియేషన్ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌ను శాలువాతో సన్మా నించిన న్యాయవాదులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన ఎన్నికల్కెన తరువాత పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీగా గత



ఐదేళ్లలో నేను రూ.12 వేల కోట్ల నిధులు తెచ్చానని, ఇందులో జాతీయ రహదారుల నిర్మాణానికే రూ.5 వేల కోట్లకు పైగా ఉన్నాయని తెలిపారు. అయినా కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ కూటమి పక్షాన ప్రధాని అభ్యర్థి ఎవరో తేల్చలేని దుస్థితిలో ఉందని, ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు.



# ప్రశ్నించినందుకు ఎట్రాసిటీ కేసుపెట్టారు

- పెనుమూలి రచ్చబండ సభలో మైనారిటీ మహిళ ఆవేదన

దుగ్గిరాల:

సమస్యలపై ప్రశ్నించినందుకు మహిళను అని కూడా చూడకుండా వైసిపి నాయకులు తనపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు బనాయించారని ఓ మైనారిటీ మహిళ యువనేత నారా లోకేష్ ఎదుట వాపోయింది. దుగ్గిరాల మండలం పెనుమూలి గ్రామంలో



రచ్చబండ సందర్భంగా సానియా సుల్తానా అనే మహిళ తమ గోడు విన్పిస్తూ... నేను సంగం డెయిరీ పార్లర్ నడుపుకుంటూ ఇద్దరు బిడ్డలతో జీవనం సాగిస్తున్నాను.

వర్షం పడితే మా బిడ్డలు స్కూలుకి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు, గ్రామంలో కనీసం కాల్వల్లో పూడిక తీయడంలేదు. ఉర్దూ స్కూలుకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యేని అడిగినందుకు నాపై ఎస్సీ,ఎస్టీ ఎట్రాసిటీ కేసు బనాయించారు. వేళపాళా లేకుండా ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తుండటంతో కొద్దిరోజులు ఊరువదిలి పొరుగు ఊళ్లో తలదాచుకోవాల్సి వచ్చింది. సమస్యలపై ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతారా అంటూ సుల్తానా ఆక్రోశం వ్యక్తంచేసింది.

యువనేత లోకేష్ స్పందిస్తూ... జగన్ అధికారంలోకి వచ్చాక వ్యవస్థలను రాజకీయాల కోసం ఉపయోగిస్తూ భ్రష్టు పట్టించారు. నాపై కూడా ఎస్సీ,ఎస్టీ ఎట్రాసిటీ, హత్యాయత్నం కేసుతో సహా 23 కేసులు బనాయించారు. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా



ఎవరూ మాట్లాడకూడదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు కూడా పలువురిపై కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టారని తెలిపారు.

మరికొద్ది రోజుల్లో ప్రజాప్రభుత్వం వచ్చాక ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను ఇబ్బంది పెట్టారో వారిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి ఉద్యోగాలనుంచి తొలగిస్తాం, జైలుకు కూడా పంపిస్తాం, కొద్దిరోజులపాటు ధైర్యంగా ఉండాలని లోకేష్ భరోసా ఇచ్చారు.

# రాజీనామా చేసే దమ్ముందా రేవంత్?

- ఆగస్టు 15 లోపు హామీలు నెరవేరుస్తావా...
- ఒట్లు పెట్టినా నమ్మే స్థితిలో జనం లేరు
- బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి


హైదరాబాద్, మహానాడు:

ఒకవైపు నీళ్లు లేక పంట ఎండిపోతుంటే..మరోవైపు కోసిన పంటను కొనుగోలు చేయకపోవ డం బాధాకరమని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర కార్యాలయంలో సోమవా రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తడిసిన పంటను కూడా కొనుగోలు చేస్తా అని చెప్పి మోసగించారు. పంటలకు గిట్టుబాటు ధర లేదు, బోనస్ లేదు. దేవుళ్ల మీద ఒట్లు పెడుతున్నా సీఎంను నమ్మేస్థితిలో లేరని వ్యాఖ్యానించారు. ఆరు హామీలకు ఇన్ని ఒట్లు పెడితే మీరిచ్చిన 412 హామీలకు ఎంతమంది ఒట్లు పెట్టాలని ప్రశ్నించారు. జోగులాంబ, నరసింహ స్వామి, పోషమ్మ, రాముని మీద ఒట్లు పెట్టే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ చూస్తుంటే ఆగస్టు సంక్షో భంలో కొట్టుకుపోతాడో ఏమో అని, ఆగస్టులోనే రుణమాఫీ చేస్తా



అంటుండు. ఆగస్టు 15 లోపు నెరవేర్చకపోతే రాజీనామా చేసే దమ్ముందా రేవంత్ రెడ్డి అని సవాల్ విసిరారు. ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లాల్సి వస్తదేమో అని కోమటిరెడ్డిని ముందే సీఎంగా ప్రకటిస్తుండేమో అన్న అనుమానం కలుగుతుం దన్నారు.





# దగ్గుబాటి పురంధేశ్వరి జన్మదిన వేడుకలు

రాజమండ్రి, మహానాడు:

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి జన్మదిన వేడుకలు సోమవారం రాజమండ్రిలో ఘనంగా జరిగాయి. ఎంపీ అభ్యర్థిగా ప్రచారంలో బిజీబిజీగా ఉండటంతో కుటుంబ సభ్యులు వేకువజామున ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో పురంధేశ్వరి పాల్గొన్నారు. ముందుగా వేదపండితులతో దగ్గుబాటి దంపతులు ఆశీర్వచనం తీసుకున్నారు. బీజేపీ నాయకులు, అభిమానులు హాజరయ్యారు.

# పది ఫలితాల్లో బాలికలు టాప్

(మొదటిపేజీ తరువాయి..)

మార్చి 18 నుండి 30వ తేది వరకు నిర్వహించిన పది పరీక్షల్లో అత్యధికంగా 86.69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పది పరీక్షలకు 6,23,128 మంది నమోదు చేసుకోగా, 6,16,615(98.95 శాతం) మంది పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 11,646 పాఠశాలల నుండి బాలురు 3,14,610 కాగా బాలికలు 3,02,005 మంది పది పరీక్షలకు హజరయ్యారు.

బాలురు 2,65,267(84.32 శాతం) ఉత్తీర్ణత కాగా బాలికలు 2,69,307(89.17 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 2803 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. రాష్ట్రవ్యాప్తంగా కనీసం ఒక్క విద్యార్థి కూడా ఉత్తీర్ణత సాధించలేక సున్నా శాతం ఉత్తీర్ణత సాధించినవిగా 17 స్కూల్స్ నిలిచాయి. పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలో అత్యధిక శాతం 96.37 శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలవగా, కర్నూలు జిల్లా 62.47శాతంతో అత్యల్ప ఉత్తీర్ణత సాధించి చిట్టచివరన నిలిచింది. రాష్ట్రంలోని వివిధ యాజమాన్య పాఠశాలల వారీగా చూస్తే ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఏపీ బీసీ సంక్షేమ పాఠశాలలు 98.43 శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలిచాయి.

ఈ ఏడాది విద్యాసంవత్సరం ముగియకముందు అంటే ఒక రోజు ముందే పది పరీక్షా ఫలితాలు విడుదల చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించింది. గత ఏడాది ఉత్తీర్ణత శాతం 72.74 శాతం కాగా ఈ ఏడాది 86.69 శాతం ఉత్తీర్ణత సాధించటంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఒక్క కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాకుండా పది పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహిం చటంలో ప్రభుత్వం సూపర్ సక్సెస్ అయింది. అలాగే గతేడాది నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు 933 కాగా ఈ ఏడాది మూడింతలు పెరిగి 2803 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఇక గతేడాది ఒక్క విద్యార్థి కూడా ఉత్తీర్ణత సాధించలేని పాఠశాలలు 38 కాగా వాటి సంఖ్య గణనీయంగా తగ్గి కేవలం 17 పాఠశాలలు మాత్రమే జీరో పాస్ పర్సంటేజ్ ను నమోదు చేసుకున్నాయి. సున్నా శాతం గా నిలిచిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠశాల ఒకటి కాగా, ఎయిడెడ్ పాఠశాలలు 3, ప్రైవేట్ పాఠశాలలు 13 ఉన్నాయి.

ఈ ఏడాది పది పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారు 4,27,067(69.26 శాతం) కాగా ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారు 73,200 (11.87 శాతం), ఇక తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారు కేవలం 34,307(5.56 శాతం). అంటే ఈ ఏడాది ఉత్తీర్ణతలో రికార్డు నెలకొల్పడంతో పాటు ఉత్తీర్ణతలో మెరుగైన ఫలితాలు సాధించి పదవ తరగతి విద్యార్థులు టాప్ లో నిలిచారు.

పది ఫలితాలను విడుదల చేసిన అనంతరం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో పరీక్షలు ఒక భాగం మాత్రమేనని ఇదే జీవితంలో సక్సెస్ పై ప్రభావం చూపదని, పది ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థులు అధైర్యపడవద్దని, క్రుంగిపోవద్దని సూచించారు. తల్లితండ్రులు సైతం ఆ విద్యార్థుల్లో స్థైర్యం నింపాలని కోరారు. పది పరీక్ష ఫలితాల కోసం www.bse.ap.gov.in వెబ్ సైట్‌ను సందర్శించాల్సిందిగా కోరారు. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే24 నుండి జూన్ 3 వరకు నిర్వహిస్తామని చెప్పారు. ఆన్ లైన్ లో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల లాగిన్ నుండి అప్లికేషన్ స్వీకరిస్తామని తెలిపారు.

ఈ నెల 23 నుండి 30 వ తేదీ వరకు ఆలస్య రుసుము లేకుండా, మే 1, నుండి మే 23 వరకు ఆలస్య రుసుంతో (రూ. 50)అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. అలాగే రీ కౌంటింగ్ రూ. 500, రీ వెరిఫికేషన్ కు రూ. 1,000 దరఖాస్తు రుసుంను ఈ నెల 30వ తేదీ లోపు ఆన్ లైన్ లో చెల్లించాలని సూచించారు. పది పరీక్షల నిర్వహణకు ఆరు నెలల ముందు నుండి పకడ్బందీగా ఏర్పాట్లు చేయడంతో ఈ ఏడాది కనీసం ఒక్క కాపీయింగ్, ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు లేకుండా విజయవంతంగా పరీక్షలు నిర్వహించామని, ఇందుకు సిబ్బందికి అభినందనలు తెలిపారు.

ఇక ఈ విద్యా సంవత్సరం నుండి PEN యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్‌ను విద్యార్థులకు కేటాయించామని చెప్పారు. ఈ ఏడాది పది పరీక్షల్లో సహాయకుడి అవసరం లేకుండ కంప్యూటర్ ద్వారా 13 మంది దివ్యాంగులు పరీక్షలు వ్రాశారని, గతేడాది ఆరుగురు విద్యార్థులు ఈ విధంగా కంప్యూటర్ ద్వారా పరీక్షలు వ్రాశారని గుర్తుచేశారు. సబ్జెక్ట్ వారీగా మార్కులతో కూడిన పదవ తరగతి ఉత్తీర్ణత ధృవపత్రాలు అన్ని పాఠశాలలకు నిర్ణీత సమయంలో పంపించబడతాయని, సంబంధిత ప్రధానోపాధ్యాయుల సంతకం చేసిన తరువాత విద్యార్థులకు అందిస్తారని వివరించారు. డిజిటల్ సంతకం చేసిన మైగ్రేషన్ సర్టిఫికేషన్ ను నాలుగు రోజుల తరువాత అధికారిక వెబ్ సైట్ లో ఉంచుతామన్నారు.

కార్యక్రమంలో సీమ్యాట్ డైరెక్టర్ వి.ఎన్.మస్తానయ్య, సమగ్రశిక్షా ఏఎస్పీడీ డా. కె.వి.శ్రీనివాసులు రెడ్డి, శామో డైరెక్టర్ ఎ.సుబ్బారెడ్డి, ఎస్సెస్సీ బోర్డు డైరెక్టర్ డి. దేవానంద రెడ్డి, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ డా. బి.ప్రతాప్ రెడ్డి, కేజీబీవీ సెక్రటరీ డి.మధుసూదన రావు, ఏపీఆర్ఐఈఎస్ సెక్రటరీ నరసింహా రావు, ఏపీ ఓపెన్ స్కూల్ డైరెక్టర్ కె.నాగేశ్వరరావు, ఏపీ టెట్ జాయింట్ డైరెక్టర్ డా. మేరీ చంద్రిక, కాకినాడ ఆర్జేడీ జి.నాగమణి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల డీఈవోలు యు.వి. సుబ్బారావు, తాహెరా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల పర్వం















జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 23, ఏప్రిల్ 2024






**సత్తెనపల్లి:** కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఎన్టీఆర్, కోడెల విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా తరలి వెళ్లి నామినేషన్ వేశారు.

అవనిగడ్డ కూటమి అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన సతీమణి విజయలక్ష్మితో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు కొత్తపేట రోడ్డులోని షిరిడీ సాయి మందిరంలో పూజలు చేశారు.







**వేమూరు:** వేమూరు కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గం నుంచి భారీగా కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

# తెలుగుదేశం పార్టీకి గిరిజనుల మద్దతు

### మంగళగిరికి వచ్చిన వివిధ జిల్లాల శ్రేణులు
### టీడీపీతోనే సామాజిక న్యాయం: వర్ల రామయ్య

**మంగళగిరి, మహానాడు:** చంద్రబాబుపై నమ్మకంతో నంద్యాల, వివిధ జిల్లాలకు చెందిన 600 మంది గిరిజనులు సోమవారం తెలుగుదేశం పార్టీకి బేషరతుగా మద్దతు ప్రకటించారు. ఆత్మకూరు ప్రాంతానికి చెందిన వారంతా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు భ్కైరి ఓంకార్ నేతృ త్వంలో గిరిజన సమైక్య సమ్మేళనం పేరుతో మంగళగిరి కేంద్ర కార్యాలయానికి వచ్చారు. అనంతరం సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని దళిత గిరిజన, మైనార్టీ, వెనుకబడిన తదితర వర్గాలన్నీ చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ఒక్కటే ఈ వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలియజేశారు.




దళిత-గిరిజనుల స్థితిగతులు మారాలంటే తెలుగుదేశం పార్టీకి ఓట్లేసి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ కూడా పాల్గొన్నారు.

# పోలింగ్ రోజున ఇదే స్ఫూర్తి కొనసాగాలి

### గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని నామినేషన్
### కదంతొక్కిన కూటమి నాయకులు, కార్యకర్తలు
### ట్రాఫిక్‌తో ఇబ్బంది పడిన ప్రజలకు క్షమాపణలు
### నమ్మకం వమ్ము కాకుండా పనిచేస్తానని వెల్లడి



**గుంటూరు, మహానాడు:** గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని నామినేషన్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు నగరంలో భారీ ర్యాలీ జరిగింది. జన సందోహం మధ్య కార్యకర్తలు కదంతొక్కారు. వీధులు పసుపుమయంగా మారాయి. వేలాదిగా తరలివచ్చిన కూటమి శ్రేణులు, ప్రజలకు పెమ్మసాని కృతజ్ఞతలు తెలిపారు. ర్యాలీ కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తి ఇబ్బందిపడిన వారికి క్షమాపణలు చెప్పారు. ఇదే స్ఫూర్తి పోలింగ్ రోజున కూడా కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి, అమరావ తికి జరిగిన అన్యాయానికి ప్రజలు బదులు చెప్పాలని కోరారు. నా గెలుపు ఖాయం. మెజార్టీ పైనే దృష్టి అని పేర్కొన్నారు. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కాకుండా పని చేస్తానని తెలిపారు. గుంటూరు పార్లమెంట్ ప్రజలకు కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు సేవ చేస్తానని, అవినీతికి తావు లేని రాజకీయాలు చేస్తానని పేర్కొన్నారు.

### అఫిడవిట్‌లో కళ్లు చెదిరే ఆస్తులు

అఫిడవిట్‌లో పెమ్మసాని ఆస్తులు, అప్పులను ప్రకటించారు. తనకు 5,700 కోట్ల ఆస్తులు ఉన్న ట్లు పేర్కొన్నారు. చరాస్తి విలువ: రూ.2,316 కోట్లు, భార్య శ్రీరత్న చరాస్తి విలువ: రూ.2,289 కోట్లుగా చూపారు. తనకు రూ.519 కోట్లు, భార్యకు రూ.519 కోట్లు అప్పులు ఉన్నట్లు వెల్లడిరచారు. జేపీఎం ఇన్వెస్ట్‌మెంట్స్‌లో తన పేరిట రూ.1200 కోట్ల విలువైన షేర్లు, భార్య శ్రీరత్న పేరిట రూ.1200 కోట్ల విలువైన షేర్లు ఉన్నట్లు చూపించారు. రూ.6.11 కోట్ల విలువ చేసే రెండు మెర్సిడ్కెజ్ బెంజ్, టెస్లా, రోల్స్ రాయిస్, టయోటా ఫార్చ్యూన్ కార్లు ఉన్నట్లు పేర్కొ న్నారు. బ్యాంకు ఖాతాల్లో తన పేరిట రూ.5.97 కోట్లు, భార్య పేరిట రూ.5.90 కోట్లు, భార్య పిల్లలకు కలిపి 6.86 కిలోలు బంగారు ఆభరణాలు, గుంటూరు జిల్లాలో రూ.2.67 కోట్ల విలువైన వ్యవసాయ భూములు, కృష్ణా జిల్లాలో తన భార్య పేరిట 2.33 కోట్ల విలువైన వ్యవ సాయ భూమి, హైదరాబాద్‌లో 28.10 కోట్ల విలువైన వ్యవసాయేతర భూములు, అమెరికాలో 6.82 కోట్ల విలువైన వ్యవసాయేతర భూములు, హైదరాబాద్‌లో 29.73 కోట్ల విలువైన వాణిజ్య భవనం, ఢల్లీలో రూ.72 కోట్ల విలువైన భవనం, భార్య పేరిట రూ.34.82 కోట్ల నివాస భవనం, అమెరికాలో 28.26 కోట్ల విలువైన నివాస భవనాలు ఉన్నట్లు వెల్లడించారు.

# టీడీపీ కార్యాలయానికి నిప్పు

### నాగిరెడ్డిపాలెంలో వైసీపీ మూకల నిర్వాకం
### సందర్శించిన భాష్యం ప్రవీణ్



**గుంటూరు/బెల్లంకొండ, మహానాడు:** బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వైసీపీకి చెందిన గుర్తుతెలియని దండుగులు ఆదివారం అర్థరాత్రి సమయంలో నిప్పు పెట్టి దహనం చేశారు. విషయం తెలుసుకుని పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్, వెన్న సాంబ శివారెడ్డి కార్యాలయాన్ని సోమవారం సందర్శించారు. ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పోలీసులకు చెప్పినా వారు వచ్చి చెదరగొట్టారు తప్ప వారిపై చర్యలు తీసుకోలేద న్నారు. ఎస్పీ, డీఎస్పీ, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. ఓటమి భయంతో వైసీపీ మూకలు రెచ్చిపోతున్నాయని, వారికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# చిరంజీవిని విమర్శించే స్థాయి బ్రోకర్ సజ్జలకు లేదు

(మొదటిపేజీ తరువాయి..)

అదే విధంగా రాక్షసులతో ఆమె ఎంత ఇబ్బంది పడ్డారో. రేపు మళ్లీ ఇలాంటి ప్రభుత్వం వస్తే ఏం జరుగుతుందో ప్రజలు ఆలోచించుకోవాలి.


### మెగాస్టార్ చిరంజీవిని విమర్శించే స్థాయి బ్రోకర్ స్టార్ సజ్జలకు లేదు

జగన్ రెడ్డి ఏనాడైనా సేవాభావంతో పని చేశారా? ఒక అహంకారం, విధ్వంసం, దోపిడీ విధానాలే జీవిత ఆశయంగా పని చేశారు. దేవుడి కంటే గొప్పవాడు అనే విధంగా జగన్ ఉన్నారు. ప్రజలు భానిసలు అనుకుంటున్నారు. అసలే కోతి కల్లి తాగి ముళ్ళ కొట్టిన విధంగా జగన్ ఉన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలను 5 ఏళ్లుగా కలవలేదు. అహంకారానికి తోడు ఉన్న సైకో జగన్.

ఆయన చేతిలో రాయితో తల్లిని, చెల్లిని, మనల్ని కొట్టి ఆఖరికి తనకు తానే కొట్టుకునే పరిస్థితి. సినీ నటుడు చిరంజీవి ప్రజారాజ్యం పెట్టిన వ్యక్తి. ఆయనకు సమాజంలో ఎంతో గౌరవం ఉంది. కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించారు. రాజమౌళి బాహుబలి సినిమా తీసి ప్రపంచానికి చాటిన వ్యక్తి. పక్కనే ప్రభాస్ కూడా ఉన్నారు. ఇలాంటి పెద్దలను ఇంటికి పిలిచి అవమానించిన నీచుడు జగన్. సాక్షి ఆఫీస్ లో గుమస్తాగా పని చేసిన వ్యక్తి బ్రోకర్ సజ్జల కూడా చిరంజీవిని విమర్శిస్తున్నారు.

### పవన్ కాలిగోటికి కూడా జగన్ సరిపోడు

వైసీపీ నాయకులు అహంకారంతో కొట్టుకుంటున్నారు. వారి అహంకారాన్ని దించే ఆయుధం ప్రజల దగ్గర ఉంది. దళితుడిని చంపి డోర్ డెలివరి చేస్తున్నారు. సభ్యసమాజం తలదించుకునేలా పవన్ కళ్యాణ్ ని బూతులు తిట్టారు. చివరికి ఆయన తట్టుకోలేక నా పెళ్లాలా గురించి మాట్లాడతావా.. నువ్వు కూడా వచ్చి నాతో కాపురం చేయమని జగన్ కి బుద్ధి చెప్పారు. మేమెప్పుడైనా మీ భార్య విషయం మాట్లాడామా? మీ కుటుంబ సభ్యుల గురించి మాట్లాడామా? కాని మీరు మాత్రం అసెంబ్లీలో మా కుటుంబ సభ్యులపై మాట్లాడతారా? పవన్ కళ్యాణ్ ఎక్కడ? సైకో జగన్ ఎక్కడ? పవన్ కళ్యాణ్ కి రాజకీయాలు అవసరం లేదు. ఆయన పవర్ స్టార్ ఏ సినిమాలో నటించినా డబ్బులు



వస్తాయి. అలాంటి వ్యక్తి కాలి గోటికి కూడా సరిపోడు జగన్.

### మద్యం షాపుల్లో ఆన్ లైన్ పేమెంట్ ఎందుకు లేదు?

జగన్ చేతిలో నేను బాధితుడునే. 40 ఏళ్లుగా నేనెంటే చాలా మంది భయపడతారు. కాని జగన్ సైకో కాబట్టి భయ పడలేదు. రఘురామకృష్ణం రాజును పోలీసులతో దాడి చేయిం చారు. రాష్ట్రంలో ఏ వ్యవస్థ పని చేయడం లేదు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం ఏ వ్యవస్థ పని చేయడం లేదు. పోలవరం, అమరావతిని నాశనం చేశారు. న్యాయమూర్తులను తిట్టే వాళ్లను, సిబిఐ కేసుల్లో ఉన్న వారిని పక్కన పెట్టుకొని ఊరేగుతున్న వ్యక్తి ప్రవర్తన గురించి ప్రజలు ఆలోచించుకోవాలి.

రాష్ట్రాన్ని మొత్తం దోచేసుకున్నారు. పెరుగు, మీగడ మింగేసి ప్రజలకు నీళ్ల మజ్జిగ పంచుతున్నారు. నాశిరకం జే బ్రాండ్ తో ప్రజల ప్రాణాలు హరిస్తున్నారు. గతంలో రూ.60 క్వార్టర్ బాటిల్ ఇప్పుడు రూ.200 అంటే రూ.140 ప్రజల డబ్బులు జలగలా మింగేస్తున్నారు. ఏ బ్రాంది షాపుల్లో ఆన్ లైన్ పేమెంట్లు ఉన్నాయా? టీ కొట్లో, తోపుడు బండ్లకు సైతం ఆన్ లైన్ ఉంటే మద్యం షాపుల్లో మాత్రం ఎందుకు పెట్టలేదు.

### జగన్‌లాంటి బందిపోటు ద
### దొంగను తరికొట్టేందుకు ఏకమవ్వాలి

మద్యపాన నిషేదం చేసిన తరువాతే ఓట్లు అడుగుతానని హామీనిచ్చాడు చేశాడా? ప్రత్యేకహెూదా వచ్చిందా? సీపీఎస్ రద్దు చేశాడా? కరెంట్ చార్జీలు తగ్గించాడా? 9 సార్లు విద్యుల్ చార్జీలు పెంచారు. టిడిపి హయాంలో ఏనాడు కరెంట్ చార్జీలు పెరగలేదు. జాబ్ క్యాలెండర్ పెట్టాడా? డీఎస్సీ ఇచ్చాడా? కూటమి వచ్చిన వెంటనే డిస్సీపై తొలి సంతకం పెడతాను. ఒక



దొంగ, దోపిడీదారుడు మీ ఇంటి మీదకు వస్తే ఏం చేస్తారు? ఊరంతా ఒకటై దొంగను తరుముతారు. బందిపోటు దొంగ వచ్చి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు అతని చేతుల నుంచి రాష్ట్రాన్ని కాపడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

బీజేపీ, టిడిపి, జనసేన పార్టీలు ప్రజలు గెలవటం కోసమే. మళ్లీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నడిపి నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాను. అన్ని వర్గాలకు మ్యానిఫెస్టో ఇస్తాం. సూపర్ సిక్స్ లో ఆడబిడ్డలకు మహా శక్తి కింద నాలుగు కార్యక్రమాలు ఇస్తున్నారు. ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి ఐదేళ్లల్లో రూ.90వేలు ఇస్తాం. తల్లికి వందనం కింద ఎంత మంది విద్యార్థులంటే అందరికి రూ.15వేలు ఇస్తాం. ఆంక్షలు లేకుండా పూర్తిగా ఇస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తాం.

### సాగు నీటికి, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం

యువగళంతో రూ.3వేల నిరుద్యోగ భృతి, 5 ఏళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. టిడిపి, జనసేన పార్టీలకు సంపద సృష్టించడం తెలుసు, దోపిడీ తెలిసిన పార్టీ వైసీపీ. అన్నదాతను ఆదుకుంటాం. రూ.20 వేలు ఏడాదికి ఇస్తాం. సాగు నీరుకు, వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తాం. మొదటి తారీఖున వాలంటీర్లు కాకుండా సచివాలయం ఉద్యోగులతో ఇంటింటికి ఫింఛన్ ఇవ్వాలి. ఏప్రిల్ నుంచి ఇంటి దగ్గరే రూ.4వేలు ఫింఛన్ ఇస్తాం. రూ.200 నుంచి రూ.2000 ఫింఛన్ పెంచిన పార్టీ టిడిపి. జగన్ రెడ్డి ఇళ్ల పేరుతో గూడు కట్టారు. ప్రతి ఒక్క పేదవాడికి ఇంటిని అందిస్తాం.

### జాబు రావాలంటే కూటమి రావాలి

పారిశ్రామిక వేత్తగా సత్తాను చాటిన వ్యక్తి. అనుభవం ఉన్న వ్యక్తి నెహ్రూ...పోరాట యోధుడు. మంచివ్యక్తిని ఆదరించకపోతే ఉపయోగం లేదు. త్యాగల నాడు రావడానికి కారణం నెహ్రూ. పుష్కర, పురుషోత్తమ పట్నం ప్రాజెక్టులను తెచ్చింది నెహ్రూ. అన్ని ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు పూర్తి చేస్తాం. విద్యకు ప్రాధాన్యం ఇస్తాం. మెరుగైన ఆరోగ్యం కోసం వైద్య సేవలు అందిస్తాం. జాబు కావాలంటే కూటమి రావాలి, గంజాయి కావాలంటే వైసీపీ రావాలి. పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం. మీ ఫోన్ లో క్యాలిక్యులేటర్ తీసుకొని మేము చెప్పిన పథకాలతో బాగుపడతారా? జగన్ మాయ మాటలతో బాగు పడతారో లెక్క వేసి చూసుకోండి." అని చంద్రబాబు అన్నారు.




8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 23, ఏప్రిల్ 2024


## కూటమికి బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు

**రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తాం**

**వినుకొండలోనూ జీవీ గెలుపునకు కృషిచేస్తాం**

**రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు వెల్లడి**

**వినుకొండ, మహానాడు:**

ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం, జనసేన, బీజీపీ కూటమి విజయానికి కృషి చేస్తామని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. బీసీ, ఎస్సీలపై జరుగుతున్న దాడుల నియంత్రణ, యువత, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏకు మద్దతుగా ఉండాలని ఇటీవల గుంటూరు ప్లీనరీ సమావేశంలో నిర్ణయం తీసుకున్న ట్లు వెల్లడిరచారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలనే సంకల్పంతో ఆరోజు ఏకగ్రీవం గా తీర్మానం చేశామన్నారు. ఈ మేరకు సోమవారం వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జీవీ ఆంజనేయులును కలిసి మద్దతు ప్రకటించారు. అనంతరం మాట్లాడిన కేశన శంకరరావు కూటమికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా నియోజక వర్గాల్లో పర్యటిస్తూ బీసీలను ఏకతాటిపైకి తెస్తామన్నారు. వైకాపాలో ఉన్న బీసీ నేతలు సామాజిక న్యాయం కోణంలో తీసుకున్నారే గానీ ఏనాడ్కెనా ఈ రాష్ట్రంలో బలహీనవర్గాలపై దాడులను ఖండిరచారా అని ప్రశ్నించారు. చట్టసభల్లో బీసీలకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడిన దాఖలాలు ఉన్నాయా అని నిలదీశారు. ఈ పరిస్థితుల్లో బలహీనవర్గాలు మొత్తం రాష్ట్రంలో మార్పును కోరుకుం టున్నారని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి ప్రాంతంలో అంబేద్కర్ స్మృతివనంలానే గుంటూరు, విజయవాడ మధ్య మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతివనం కూడా ఏర్పాటు చేయాలని చంద్రబాబును కోరామని, దానికి సానుకూలంగా స్పందించి అధికారంలోకి రాగానే ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారని తెలిపారు. జీవీ ఆంజనేయులు ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో పేద ప్రజల హృదయాలను చూరగొన్నారని కొనియాడారు. బలహీనవర్గాలకు అండదండగా ఉంటున్న జీవీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ తనకు, కూటమికి మద్దతు ప్రకటించిన బీసీ సంక్షేమ సంఘానికి ధన్యావాదాలు తెలిపారు. గత ఎన్నికల సమయంలో



అధికారంలోకి రాగానే రుణాలు పెంచుతామని, పెళ్లికానుకను రూ.లక్ష చేస్తామని, విదేశీ విద్యకు ఆర్థిక సాయాన్ని రూ.25 లక్షలు చేస్తామంటూ మభ్యపెట్టి జగన్ బీసీలను మోసం చేశారని మండిప డ్డారు. దాంతోపాటు బీసీ సంఘం నేతలు వైసీపీని ఛీకొట్టడానికి కారణం... స్థానిక సంస్థల్లో వారి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి కుదించడమేనని అభిప్రాయపడ్డారు. దాని వల్ల బీసీలు 16,800 పదవులు కోల్పోయారన్నారు. అంతేకాక 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి 56 రూపాయలు కూడా ఇవ్వని దద్దమ్మ ప్రభుత్వం వైకాపా సర్కార్ అని మండిపడ్డారు. బీసీల పట్ల అతి కిరాతకంగా వ్యవహరించిన జగన్ రాష్ట్రంలో పట్టుమని 10 సీట్లయినా గెలుస్తారా అని ప్రశ్నించారు. పల్నాడు జిల్లాలో ఒక్క సీటు కూడా వైసీపీ గెలిచే పరిస్థితి లేదన్నారు. 2 లక్షలకు పైగా మెజార్టీతో ఎంపీ సీటును కైవసం చేసుకుంటామన్నారు. వినుకొండలో కూడా ఎమ్మెల్యే బొల్లా అనేకమంది బీసీలను వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే వారంద రికీ తగిన గుణపాఠం చెప్పి తీరాలన్నారు. ఈ ఎన్నికల్లో 160కి పైగా సీట్లను తెలుగు దేశం కూటమి గెలుచుకోబోతుందని జోస్యం చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వంలో కార్మికులకు రక్షణ కల్పిస్తామని, రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని తెస్తామన్నారు.

## దర్శిలో గొట్టిపాటి లక్ష్మికి జన జాతర

**నామినేషన్‌కు పోటెత్తిన ప్రజలు**

**వేలాదిగా తరలివచ్చిన కూటమి శ్రేణులు**

**దర్శి భవిష్యత్తు కోసం పనిచేస్తానని వెల్లడి**

**ప్రకాశం జిల్లా దర్శి, మహానాడు:**

దర్శి కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి నామినేషన్ కార్యక్రమం వేలాదిమంది కార్యకర్తలు, కూటమి శ్రేణులు, ప్రజల మధ్య ఘనంగా జరిగింది. ముందుగా రాజంపల్లిలో ఆంజనేయ స్వామి గుడిలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేసి కురిచేడు రోడ్డులోని పార్టీ కార్యాలయానికి చేరుకుని అక్కడి నుంచి ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయం వద్దకు అశేష ప్రజానీకం మధ్య చేరుకుని నామినేషన్ వేశారు. వేలాదిగా తరలివచ్చిన జనంతో దర్శి పట్టణం పసుపుమయమైంది. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ఆమె వెంట ఉన్నారు.

**నాయకులకు కృతజ్ఞతలు: లక్ష్మి**

నామినేషన్‌కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి తిరునగరి జ్యోత్స్న, కాపు సంఘం రాష్ట్ర నాయకులు వంగవీటి రాధాకృష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలా జీ, బాబాయ్ గొట్టిపాటి రవి, గోరంట్ల రవికుమార్, నారపశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, షేక్ రియాజ్, పమిడి రమేష్, బొటుకు రమేష్, వరికూటి నాగరాజు, మాదపాకుల శ్రీనివాసరావు, తిండి నారాయణరెడ్డి, ఇతర నేతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. దర్శి భవిష్యత్తు కోసం, అభివృద్ధి కోసం పనిచేస్తానని చెప్పారు. దర్శిలోనే ఉంటా..ఆసుపత్రి పెట్టి సేవలందిస్తా...




అవినీతి లేని పాలన అందిస్తా అని భరోసా ఇచ్చారు. దొనకొండ పారిశ్రామికవాడ అభివృద్ధి, నెదర్లాండ్ స్కీము అభివృద్ధి కోసం కృషి చేస్తానని వెల్లడిరచారు. ఫ్లోరిన్ రహిత దర్శిగా మారుస్తానని, పంటలు పండే విధంగా ఆయకట్టు చివరి భూములకు నీరందేలా చూస్తానని తెలిపారు. కాగా నామినేషన్ జన జాతరను తలపించింది. డప్పుల కోలాటాలు, కేరళ వాయిద్యాలు, మహిళల కోలాటాలు, యువకుల కేరింతల మధ్య ఉత్సాహంగా సాగింది.

## కూటమికి జైకొట్టిన వందలాది కుటుంబాలు

**చదలవాడ, శ్రీకృష్ణదేవరాయలు సమక్షంలో చేరిక**

**వైసీపీ అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై ధ్వజం**

**నరసరావుపేట, మహానాడు:**

కూటమి జోరుకు నరసరావుపేట వైసీపీ గుడారంలో వణుకు మొదలవుతోంది. గత వారం రోజులుగా వేలాది వైసీపీ కుటుంబాలు నరసరావుపేట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవిందబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుంటున్నారు. సోమవారం కూడా నరసరావుపేట 34వ వార్డు రామానగర్‌లో 30 యాదవుల, కుమ్మర కుటుంబాలు, 7వ వార్డులో 50 కుటుంబాలు పార్టీలో చేరాయి. టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, చదలవాడ అరవిందబాబు, జనసేన ఇన్‌చార్జి సయ్యద్ జిలాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వల్ల రాష్ట్రానికి, నియోజక వర్గానికి ఒరిగింది లేదన్నారు.






## సోమిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరికలు

**మల్లూరు పంచాయతీలో వైసీపీ ఖాళీ**

**కాకాణిపై పెల్లుబుకుతున్న వ్యతిరేకత**

**నెల్లూరు, మహానాడు:**

నెల్లూరు వేదాయపాళెంలోని సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి కార్యాలయంలో ముత్తుకూరు మండలం మల్లూరు గ్రామపంచాయతీకి చెందిన 150 వైసీపీ కుటుంబాలు ఆయన సమక్షంలో చేరారు. మల్లూరు గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ వేల్పుల మణికృష్ణ, ఉలవపాటి నవీన్, సాదం నాగేశ్వరరావు, పెళ్లూరు అనిల్ ఆధ్వర్యంలో 60 కుటుంబాలు, మల్లూరు దళితవాడ నుంచి 60 కుటుంబాలు, కుమ్మరిమిట్ట నుంచి 30 కుటుంబాలు చేరాయి. దీంతో మల్లూరు ఖాళీ అయింది.



**నూజివీడు నియోజకవర్గంలో**

## వైసీపీకి భారీ షాక్

**టీడీపీలోకి 40 మంది వైసీపీ నాయకులు**

**కండువాలు కప్పి ఆహ్వానించిన లోకేష్**

**అమరావతి:**

నూజివీడు నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. నూజివీడు టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో 40 మంది ప్రస్తుత ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, వైసీపీ బీసీ, ఎస్సీ, యూత్ సెల్ నాయకులు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వారికి నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి నిర్మించుకోవటానికి ప్రతిఒక్కరూ కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగా చేరినవారు వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో తులిమిల్లి కృష్ణకుమారి, తులిమిల్లి రంగారావు, చీలి లక్ష్మి, చీలి అర్లప్ప, సాయిల పంగిడయ్య, మనికల వెంకటేశ్వరరావు, తాలకొండ నాగరాజు, తాలకొండ వెంకటేశ్వరరావు, పిన్నిబోయిన పంగిడయ్య, మనికల పొన్నయ్య, వలసపల్లి నారాయణమూర్తి, కూరపాటి సత్య నారాయణ, వలసపల్లి పూర్ణచంద్రరావు,



రాయల సూర్యనారాయణ, కురకుల ఏడుకొండలు, కాజా రాంబాబు, చెన్ను నాగయ్య, నీలం నల్లయ్య, వేమారెడ్డి చిట్టిబాబు, కాజా కిషోర్, కాజా పోతురాజు, పాలకుర్తి కోటయ్య, సోలా లక్ష్మీదుర్గ, ముడి తిరుపతిరావు, బత్తుల మాధవరావు, చలసాని భాస్కర్, చల్లగుళ్ల నాగాంజనేయులు, పెనుగంటి నాగేశ్వరరావు, నత్తా నాగేశ్వరరావు, రెంటపల్లి సాయికుమారి, రెంటపల్లి రాజ్‌కుమార్, బుర్రి సుధాకర్, కత్తుల కిషోర్‌కుమార్, కోలవెంటి ప్రేమ్‌చంద్ తదితరులు ఉన్నారు.



శ్రీశైలం: శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జునస్వామి వారిని సోమవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు దర్శించుకున్నారు. వేదపండితులు వారికి స్వాగతం పలికి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకముందు సాక్షి గణపతిని, వీరభద్రస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.







జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 23, ఏప్రిల్ 2024





# జగన్ ఈ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ

**జగన్ రాష్ట్రాన్ని దోచుకోవడానికి వచ్చిన బందిపోటు**

**ఐదేళ్లలో జగన్ అండ్ కో ఉత్తరాంధ్రలో రూ.40 వేల కోట్ల విలువైన ఆస్తులు కొట్టేశారు**

**నాడు ఐటి హబ్‌గా ఉన్న విశాఖ నేడు గంజాయి హబ్ గా మారింది**

**అగ్గిపెట్టె లాంటి ఇళ్ళులు కట్టి గొప్పలు చెబుతున్నారు..మేం రాగానే 3 సెంట్ల స్థలంలో పేదలకు ఇళ్ళు నిర్మిస్తాం**

**ఈ రాష్ట్రానికి నేనే సేఫ్ డ్రైవర్‌ని, రాష్ట్రం కోసమే టీడీపీ, జనసేన బీజేపీ పొత్తు**

**శృంగవరపు కోటను విశాఖ జిల్లాలో కలుపుతాం**

**శృంగవరపు కోట ప్రజాగళం బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**

**శృంగవరపుకోట, మహానాడు:** శృంగవరపుకోట ఎన్నికల సమరానికి శృంగవరపుకోట సై అంటోంది. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలనలో నిండామునిగిన ప్రజల్లో బాధ, ఆవేదన, ఆక్రందన స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇవాళ 43వ ప్రజాగళం సభ.. మన సభలకు భారీగా

ప్రజల నుంచి స్పందన వస్తోంది. ఊర్లకు ఊర్లు కదులుతున్నాయి.. ఎక్కడికక్కడ జనసముద్రాన్ని తలపించేవిధంగా సభలు జరుగుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో వైసీపీ పాలన అంతం కావాలి మా అందరి భవిష్యత్తు భాగుండాలనేది మీ అందరి ఆకాంక్ష.

హుద్‌హుద్ తుఫాన్ కంటే దారుణమైన తుఫాన్ మే13వ తేదీన రాజకీయ తుఫాన్ రాబోతోంది. ఈ దెబ్బకు వైసీపీ బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయం. వైసీపీ పాలనలో ప్రజలు స్వేచ్ఛగా బతికే పరిస్థితి ఉందా? గుంటూరుకు చెందిన కోవూరి లక్ష్మి ఆదర్శ మహిళామండలిని నిర్వహిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషిచేసే సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంది.

రాష్ట్రంలో విచ్చవిడిగా గంజాయి సరఫరా, ప్రైవేట్ భూముల కబ్జాపై పోరాటం చేసింది. రాష్ట్రంలో అరాచకాలపై ప్రధాని మోదీ, సీజేఐని కలవడానికి ప్రయత్నిస్తే అనుమతి లభించకపోతే నిరసనగా కోవూరి లక్ష్మి తన బొటన వేలు కట్ చేసుకుని నిరసన తెలిపింది. నా బొటనవేలు పోయిన పర్వాలేదు వైసీపీ అరాచక పాలన పోవాలి, ప్రజలకు న్యాయం జరగాలని సంకల్పించిందంటే.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలి.

రాష్ట్రంలో ప్రతి శుక్రవారం విధ్వంసాలు సృష్టిస్తున్నారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం లేదు నియంతృత్వం, అహంకారికి సైకో తనం కలిసివచ్చిన పాలన సాగుతోంది. ఎస్.కోటలో విచ్చలవిడిగా గంజాయి విక్రయిస్తున్నారు. రాష్ట్రమంతా గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం మయమైంది. ఓ వ్యక్తి స్వార్థం కోసం రాష్ట్రాన్ని నాశనం చేసే పరిస్థితికి వచ్చారు.

దేశంలో ఎక్కడ గంజాయి మూలలు దొరికినా విశాఖను నుంచి వచ్చిందనే బాధాకరమైన పరిస్థితి తీసుకొచ్చారు. విశాఖను భూబకాసురులు దోచుకున్నారు. ప్రశాంతమైన ఈ



ప్రాంతానికి వైసీపీ రాక్షసమూక వచ్చి కూల్చివేతలు, సెటిల్ మెంట్లు, కబ్జాలు, భూమాఫియాతో కొల్లగొట్టి అశాంతి, అలజడి నెలకొల్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే ప్రశాంతమైన విశాఖ మరో పులివెందులగా మారిపోరే పరిస్థితి ఉంది. పులివెందుల రౌడీ రాజకీయాలు ఇక్కడ సాగనీయకూడదు.

టీడీపీ అధికారంలోకి వస్తే ఉద్యోగాలు వస్తాయి.. జగన్ వస్తే గంజాయి వస్తుంది. ఉత్తరాంధ్రలో రూ.40 వేల కోట్ల విలువైన ఆస్తులు కొట్టేశారు. సెంట్ పట్టాల పేరుతో స్మశానాలు, వాగులు, వంకలు, అడవుల్లో స్థాలాలు ఇచ్చి పేదలకు ద్రోహం చేశారు. ఇంటి నిర్మాణానికి కేవలం కేంద్రనిధులనే ఇచ్చి అగ్గిపెట్టిలాంటి ఇళ్లు కట్టారు. టీడీపీ అధికారంలోకి వస్తే రెండు లేక మూడు సెంట్ల స్థలం ఇచ్చి ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. అన్ని సౌకర్యాలు, హంగులతో టిడ్కో ఇళ్లు నిర్మిస్తే.. వాటిని పేదలకు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో జగన్ రెడ్డి మీ భూములపై పడే పరిస్థితికొచ్చారు. మీకు పూర్వీకుల నుంచి వచ్చిన స్థలాల పట్టాదారు పాసుపుస్తకంపై సైకో ఫోటో వేయడం ఏంటని అడుగుతున్నా. మీ భూముల సర్వే రాళ్లపై సైతం సైకో జగన్ రెడ్డి బొమ్మ వేశారు. భూ రికార్డ్ అన్ని తొలగించి మీ ఆస్తులు మొత్తం ఆన్?లైన్ చేసి.. పెత్తనం జగన్ రెడ్డి చేతిలో పెట్టుకొని దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు. టెక్నాలజీ దుర్మార్గుల చేతుల్లో ఉంటే మన ఆస్తులు కూడా దోచుకునే పరిస్థితి కల్పిస్తున్నారు. మీ బిడ్డ




బిడ్డ అంటూ వస్తున్న జగన్ రెడ్డి.. ఈ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ.

రాష్ట్రంలో కొత్తగా గులకరాయి డ్రామాను చూశారు. జగన్ మీటింగ్?లో కరెంట్ ఎలా కట్ అయ్యింది.. నా మీటింగుల్లో ఎక్కడా పవర్ కట్ కాలేదు. మీపైన నమ్మకం లేకనే జనరైటర్? సైతం ఏర్పాటు చేసుకున్నాం. కేవలం గులకరాయి డ్రామా కోసమే పవర్ కట్ నాటకాలు ఆడారు. సింపతీ ఓట్ల కోసం డ్రామాలాడే దుర్మార్గుడు జగన్ రెడ్డి. జగన్ బాబాయ్ వివేకాను చంపి నాపై హత్యాయత్నం కేసు పెట్టాడా లేదా. విశాఖలో కోడికత్తి డ్రామా నాపై నెట్టాలని చూశాడు. మళ్లీ ఎన్నికలు వచ్చినందుకే గులకరాయి డ్రామా మొదలుపెట్టారు. నేను, పవన్ కల్యాణ్ సభల్లో రాళ్లు, కర్రలతో దాడి చేశారు.

టీడీపీ పాలనలో రూ.200 ఉన్న కరెంట్ బిల్లు క్యాన్సర్ గడ్డ పాలనలో రూ.1000కి చేరింది. నా పాలనలో ఒక్కసారి కూడా కరెంట్ ఛార్జీలు పెంచలేదు.. భవిష్యత్తులో పెంచబోమని చెప్పా. ఈ పాలనలో రూ.60 ఉన్న మద్యం ధర రూ.200కు చేరింది. నాసిరకమైన మద్యం సరఫరాతో ప్రజల ప్రణాలతో చెలగాటమాడుతున్నాడు క్యాన్సర్ గడ్డ జగన్ రెడ్డి. క్యాన్సర్ గడ్డ పాలనలో పెట్రోల్, డీజిల్ ధరల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. నిరుద్యోగంలో సైతం దేశంలో ఏపీ మొదటి స్థానంలో ఉంది.

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగమైనా ఇచ్చారా అని ప్రశ్నిస్తున్నా. డీఎస్సీ నిర్వహించారా?, జాబ్ క్యాలెండర్ ఇచ్చారా? పెట్టుబడులు వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నా. యువగళం కింద మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే పెట్టి.. టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. నా హాయంలో ఎనిమిది డీఎస్సీలు, ఎన్టీఆర్ హాయాంలో మూడు డీఎస్సీలు కలిపి టీడీపీ హాయంలో మొత్తం 11 డీఎస్సీలు నిర్వహించాం. రాష్ట్రంలో ప్రస్తుతమున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో 75 శాతం టీడీపీ హాయంలో ఉద్యోగాలు పొందినవారే.

### వాలంటీర్ల జీతాల పెంచుతాం

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు రూ.10 వేలు జీతం ఇస్తాం. వైసీపీ నేతల బెదిరింపుకు భయపడి ఎవరూ రాజీనామా చేయకండి. వాలంటీర్లకు జీతాలు పెంచడంతో పాటు లక్షలు సంపాధించే మార్గం చూపిస్తాం. వాలంటీర్లు ఒత్తిడి కారణంగా తప్పు చేయకుండా, రాజీనామా చేయకుండా తిరుగుబాటు చేయాలి. అహంకారి, దోపిడీ దాదురు, విధ్వంసకారుడు మీ జీవితాలను నాశనం చేయాలని ఆలోచిస్తున్నాడు. వాలంటీర్లలో స్కిల్స్ అభివృద్ధి చేసి ఆదుకుంటాం.

### కూటమి అధికారంలోకి రాగానే

విశాఖ జిల్లాలో ఉండాల్సిన ఎస్.కోటను విజయనగరం జిల్లాలో పెట్టారు. మంత్రి బొత్స రాజకీయ స్వార్థం కోసం ప్రజాభిష్టానీకి వ్యతిరేకంగా ఎస్.కోటను విజయనగరంలో కలిపారు. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్.కోటను అభివృద్ధి చెందిన విశాఖ జిల్లాలో చేర్చి అభివృద్ధి చేస్తాం.

---

# రఘురామరాజు నామినేషన్‌కు పోటెత్తిన జనం

**రఘురామకు ఉండి నీరాజనం**

**ఉండి,మహానాడు:** ఉండి టీడీపీ అభ్యర్ధిగా నామినేషన్ వేసిన రఘురామ కృష్ణంరాజుకు ఉండి ప్రజలు నీరాజనం పలికారు. ఆయన నివాసం నుంచి మొదలైన ర్యాలీని ఉండి ప్రజలు వేలాదిగా అనుసరించారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు నుంచి భారీ స్థాయిలో ప్రజలు హాజరయ్యారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ.. రఘురామకృష్ణంరాజు



రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించబోతున్నా రని జోస్యం చెప్పారు. రఘురామకృష్ణంరాజు విజయం కోసం తామంతా సమిష్టి కృషితో పనిచేస్తామన్నారు. రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ పార్టీ ఆదేశం ప్రకారం ఉండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. సిట్టింగ్ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు రాజు సహకారంతో తాను విజయం సాధిస్తానని చెప్పారు. ఇది ఒక రాక్షసుడిపై సామాన్యులు చేస్తున్న యుద్ధం. ఇందులో సామాన్యులంతా ఒకవైపు రాక్షసులంతా ఒకవైపు ఉన్నారు. రాక్షసులు కావాలా? రాముడు కావాలా అని ప్రజలు ఇప్పటికే తేల్చుకుని తీర్పు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.











# వైసీపీని ఇంటికి సాగనంపుదాం

**విజయవాడ పశ్చిమ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి**

**విజయవాడ, మహానాడు:** ఏపీలో అయిదేళ్ళపాటు జగన్ అరాచక పాలన చేశారని, ఎన్నికల్లో వైసీపీని ఇంటికి పంపుదామని విజయవాడ పశ్చిమ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రాహ్మణ వీధి నుంచి 52వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు ఈగల సాంబ, టీడీపీ మాజీ కార్పొరేటర్ ఉమ్మడి చంటితో కలిసి కొత్తపేట కోమల విలాస్, చేపల మార్కెట్, శ్రీనివాస్ మహల్ ప్రాంతాల్లో సుజనా ప్రచారం చేశారు.



కొండ ప్రాంత వీధులలో తిరుగుతూ స్థానికులను ఓట్లు అభ్యర్థించారు. ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు, ఎన్డీఏ ఇస్తున్న హామీలపై అవగాహన కల్పించారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా పథకాలను అమలు చేస్తామని తెలిపారు. నియోజక వర్గంలోని విద్య వైద్యం తాగు నీటి సదుపాయాలని మెరుగు పరుస్తానని కొండ ప్రాంత ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రతి డివిజన్ లో ఎంపీ ఎమ్మెల్యే ఆఫీసులను ఏర్పాటు చేసి 24 గంటలు ప్రజలకు సేవ చేస్తామన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. అవినీతి అరాచక పాలన త్వరలోనే అంతం చేయాలని. కూటమి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ప్రచారంలో భాగంగా కోమల విలాస్ ప్రాంతంలోని సర్దార్ మరుపిళ్ళ చిట్టి కాంగ్రెస్ కార్యాలయాన్ని సుజనా సందర్శించారు. కార్యాలయ ఇన్‌చార్జ్ పోతిన బేసు కంటేశ్వరుడు సుజనాకు స్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకులు మరుపిళ్ల చిట్టి చిత్రపటానికి సుజనా పూలమాలలు వేసి నివాళులర్పించారు. పశ్చిమ నియోజకవర్గం ఉద్యమాల పురిటి గడ్డ అని, స్వాతంత్రోద్యమంలో ఎంతోమంది నాయకులను తయారు చేసి ప్రజాసేవకు అంకితం అయ్యేలా చేసిందని, తను కూడా ఈ ప్రాంతం నుంచి పోటీ చేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పార్టీలకతీతంగా అందరూ కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

53వ డివిజన్‌లో టీడీపీ అధ్యక్షుడు రావుల సత్యనారాయణతో కలిసి చేపల మార్కెట్ ప్రాంతాలలో ప్రచారం చేశారు. సుజనా వెంట ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ బేగ్, టీడీపీ అధికార ప్రతినిధి నాగూల్ మీరా, బీజేపీ నాయకులు పైలా సోమినాయుడు, కూటమి నాయకులు అభిమానులు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144